

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

సోమవారం 08 మే 2023

కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేత

ఆలేరుటౌన్ : ఆలేరు పురపాలక సంఘం బహదూర్‌పేటలో ఆదివారం ఆలేరు పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో 6వ వార్డులో లబ్ధిదారులు ముద్దెపాక విజయకు రూ.100016,ఖమ్మంపల్లి లక్ష్మీ రూ.100016, ,రాయపురం పూలమ్మకు రూ.100016ను మొత్తం రూ.300048 విలువ గల చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు,పత్తి వెంకటేష్, వార్డు అధ్యక్షుడు వస్పరి బాలయ్య ,కుళ్ళ వెంకటేష్,పల్లెమహేష్,వస్పరి మల్లేష్,వస్పరి శివ,వస్పరి నర్సింహులు, వస్పరిస్వామి, ఫయాజ్, దయ్యాల సంపత్, జమాల్, దొంతుల రాములు, కుళ్ళ శ్రీను, రాయపురం సుధాకర్, వస్పరి సతీష్, పల్లె బుజ్జయ్య,సుధగాని ఎల్లేష్,పరుశ, నరేష్ పాల్గొన్నారు.

నవీన్ వివాహ వేడుకల్లో దైద

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తుల నవీన్‌గౌడ్ వివాహ వేడుకల్లో ఆదివారం కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైదరవీందర్, పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, కేతేపల్లి సింగిల్‌విండో చైర్మెన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, కేతేపల్లి ఎంపీపీ పెరుమాళ్ళ శేఖర్, కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు మేడి రవిచంద్ర పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కల్లూరి శివకుమార్, అంబాలా మహేష్, శ్రవణ్, గుండాలకిరణ్, గుండాల శివ, ఎండి.యూసుఫ్, వంటెపాక నక్షత్, పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తూ ఉద్యమాలను ఆపలేరు

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య

నవతెలంగాణ-భువనగిరి



కార్మిక హక్కులను కాలరాస్తూ ఉద్యమాలను ఆపలేరని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య ప్రభుత్వాలను హెచ్చరించారు.137వ మేడే వారోత్సవాల ముగింపు జిల్లా బహిరంగసభను భువనగిరి పట్టణంలోని ప్రిన్స్‌చౌరస్తా వద్ద సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అధ్యక్షతన జరిగినది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 137 ఏండ్ల కిందటే కార్మికుల ఎనిమిదిగంటల పని దినాన్ని సాధించడం కోసం,కార్మికులు హక్కుల కోసం పోరాడి ప్రాణాలను సైతం అర్పించారే తప్ప వెనకడుగు వేయలేదన్నారు.ఆ అమరవీరుల స్ఫూర్తితో నేడు కార్మిక ఐక్యఉద్యమాలు నిర్వహించి హక్కులు కాపాడుకోవడం కోసం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.కులం,మతం పేరుతో కార్మికుల మధ్యన భావోద్వేగాలను రెచ్చగొడుతూ కార్మికవర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ ప్రభుత్వాలు ఆర్థిక,రాజకీయ ప్రయోజనాలు పొందుతున్నారని తెలిపారు.కార్మిక వర్గం ఇది గ్రహించిన రోజు ప్రభుత్వాలు కుప్పకూలుతాయని హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం మతాల మధ్య చిచ్చుపెడుతూ హిందువుల పార్టీ అని చెప్పుకుంటుదన్నారు.నిత్యం పెంచుతున్న నిత్యావసర ధరలు హిందువులపై పడదా అని ప్రశ్నించారు.అధికారం కోసం మతం వాడుకుంటున్నారు తప్ప హిందువుల కోసం కాదని అది కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే పనిచేస్తుందని విమర్శించారు.దేశ స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి కార్మికవర్గం పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్‌కోడ్‌లను కేంద్రం తీసుకువచ్చిందన్నారు.ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలుగా చేసిందని బీజేపీ ప్రభుత్వాన్ని విమర్శించారు.దేశం మొత్తం కరోనాతో అతలాకుతలమైతే మోడీ ప్రభుత్వం మాత్రం పారిశ్రామిక వేత్తలకు ఊడిగం చేయడం గురించి అలోచింస్తుందన్నారు.మొండి బకాయిల పేరుతో కరోనాకాలంలోనే రూ.70 వేలకోట్లు,మోడీ అధికారంలోకొచ్చిన నాటి నుండి రూ.6 లక్షల కోట్లు, పారిశ్రామికవేత్తలకు రద్దు చేసిందన్నారు.వాళ్ళ కోసమే లేబర్‌కోడ్‌లు తెచ్చిందని విమర్శించారు. కమ్యూనిస్ట్ పార్టీ అధికారంలో ఉన్న దేశాలలో ప్రజలకు మంచి సేవలందించారని తెలిపారు.మేడే వారోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన వివిధ క్రీడలలో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.ఈ బహిరంగ సభలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం,జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా,గొరిగే సోములు, సహాయకార్యదర్శులు బోడ భాగ్య,మాయకృష్ణ, సుబ్బురు సత్యనారాయణ, గ్రామపంచాయతీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ళ గణపతిరెడ్డి, నాయకులు పొట్ట యాదమ్మ, బందెలభిక్షం, ఆదిమూలం నందీశ్వర్, గంధమళ్ళ మాతయ్య, మంచాల మధు, బత్తుల దాసు,చెక్క రమేష్ ,వెంకటేష్ పాల్గొన్నారు.



నియోజకవర్గానికి 1500 మందికి దళితబంధు అమలు చేయాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్లగొండ

రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన విధంగా నియోజకవర్గానికి 1500 మందికి దళిత బంధు వెంటనే అమలు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. ఆదివారం కేవీపీఎస్ జిల్లా కమిటీ సమావేశం తిప్పర్తి మండల కేంద్రంలో రాఘవరెడ్డి భవనంలో కొండేటి శ్రీను అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న దృశ్య దళిత బంధు అమలైతదా లేదా అనే అనుమానాలు తావివ్వకుండా వెంటనే దళిత బంధం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో దళితులకు పేదలకు సంబంధించిన పిఓటీ భూములు పట్టాలు చేయాలని కోరారు. దళితులపైన పేదల పైన దాడులు జరుగుతున్నాయని, మిర్యాలగూడ దేవరకొండ రెవిన్యూ డివిజన్‌లో దాడులు అధికమయ్యాయని పోలీసులు తగిన విధంగా స్పందించి నేరాలను అదుపు చేయాలని కోరారు. హత్యలు జరిగిన సందర్భంగా రావలసిన పరిహారం ప్రభుత్వం వెంటనే విడుదల చేసి అంది ఇవ్వాలని కోరారు. కులం పేరుతో దూషించిన వేధించిన కొట్టిన దళితులు పోలీస్ స్టేషన్లలో దరఖాస్తులు పెట్టిన వెంటనే ఎఫ్ఐఆర్ చేసి ఇవ్వాలని, నాన్పుడు ధోరణి వలన నిందితులు బయటపడే విధంగా అవకాశం ఇచ్చినట్లు అవుతుందని తెలిపారు. కుల వ్యవక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వైద్యం ఇతర సమస్యలపైన చర్చించి ఉద్యమాలు చేయనున్నట్లు తెలిపారు. దేశంలో మనువాదుల ఆగడాలు పెరిగిపోయాయని, చరిత్రను వక్రీకరించే విధంగా చరిత్రను ధ్వంసం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెమిడాల పరిషరాములు, జిట్టా నాగేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దైద శ్రీను, బొట్టు శివకుమార్, పెరికే విజయకుమార్, కోడిరెక్క మల్లన్న, బోళ్ళు రవీందర్, దంతాల నాగార్జున, దోరేపల్లి మల్లయ్య, పాపరావు దేవయ్య, దున్న అచాలు, రాజు, నరేష్, కమల తదితరులు పాల్గొన్నారు.

వెట్టి చాకిరి వ్యతిరేకంగా పోరాడేది కమ్యూనిస్టులే



- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అమరవరం గ్రామంలో జరిగిన మేడే కార్యక్రమానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డితో కలిసి హాజరై గ్రామంలో ర్యాలి నిర్వహించి పలుచోట్ల జెండా ఆవిష్కరణలు చేసిన అనంతరం వారు మాట్లాడారు. గతంలో రోజుకు 14,16 గంటల పని విధానం ఉండేది అని దానిని 8 గంటలకు తగ్గించాలని కోరుతూ జరిగిన పోరాటంతోనే ఎర్రజెండా పుట్టిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అన్యాయానికి, దోపిడికి, వ్యతిరేకంగా పోరాడేది కమ్యూనిస్టులేనని కమ్యూనిస్టు ప్రభుత్వాలు ఉన్న చైనా, కొరియా, క్యూబా లాంటి దేశాల్లో అందరికే విద్య, వైద్యం, ఉపాధి లభిస్తుందని మన దేశంలో మోదీ ప్రభుత్వం నిత్యావసరాలు అయిన పెట్రోల్, గ్యాస్, డీజిల్ ధరలు పెంచి, ఆదాని, అంబాని లాంటి వారికి మోదీ ప్రభుత్వం దోచిపెడుతుందని అన్నారు. ఈ మేడే స్ఫూర్తితో రైతులు, కూలీలు మహిళలు, నిరుద్యోగులు ఐక్యపోరాటాలు నిర్వహించి మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు రుణాలు, డబుల్‌బెడ్‌రూం ఇల్లు, పాఠశాల భవనాల సమస్యలు వంటివి పరిష్కరించాలని అన్నారు. అనంతరం మేడే సందర్భంగా గ్రామంలో నిర్వహించిన కొల్లు కోటేశ్వరరావు గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. సీపీఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మండల నాయకులు తంగేళ్ల వెంకటచంద్ర, నూకల లక్ష్మీనర్సమ్మ, పిన్నపరెడ్డి, వెంకటరెడ్డి, మదారి నర్సింహాచారి, గోపరాజు, ఎళ్లంరెడ్డి వీరస్వామి, తుమ్మకొమ్మ యోనా, గ్రామశాఖ



కార్యదర్శి ఎస్‌కె. సైదా, సీఐటీయూ జిల్లా నాయకులు శీలం శ్రీను, పాశం వెంకటనారాయణ, ఎస్‌కె సైదా పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా కుంటల మట్టి లూటీ...



- 30 నుంచి 35 ఫీట్ల లోతుకు మట్టి తవ్వకం
- అందరుంటారు...చూస్తూనే ఉంటారు.. అక్రమాన్ని అడ్డుకోరు
- దృష్టికొచ్చిన పట్టించుకోని మండలస్థాయి అధికారులు
- రెచ్చిపోతున్న రియల్టర్లు
- చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కాకతీయుల వారసత్వ స్ఫూర్తిని ముందుకు సాగిస్తూ మిషన్ కాకతీయ పేరుతో చెరువులను, కుంటలను పునర్దరిస్తూ పూర్వ వైభవాన్ని తీసుకువస్తుంటే, కొందరు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. గ్రామాల్లోని చిన్నచిన్న చెరువులు, కుంటలను కొందరు అక్రమార్కులు ధ్వంసం చేస్తుంటే అడ్డుకోకపోగా సహకరిస్తున్నారని ఆయా గ్రామాల గ్రామీణ ప్రజలు గుసగుసలాడుతున్నారు.మండలంలోని నీర్నేముల గ్రామ సమీపంలోని కుమ్మరి కుంటలో ఐదారేండ్ల కింద కొందరు స్వలాభపరులు కుంటలోని మట్టి తోడువేయగా సుమారు 20 ఫీట్ల లోతుతో ప్రమాదకరంగా మారింది. కుంట కట్టపైనుండే రోడ్డు ఉండడంతో ఇప్పటికే పలు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి.ఇదిలా ఉండగా మండలంలోని కుంకుడుపాముల గ్రామ సమీపంలో సుమారు రెండెకరాల విస్తీర్ణంలో బొక్కోళ్ల (బొక్కొని) కుంట ఉంది. వారం రోజుల కింద ఒక రియాల్టర్ కుంటపై భాగంలో ఉన్న వ్యవసాయభూమిని కొనుగోలు చేసి, ఎలాంటి అనుమతులు తీసుకోకుండా, నిబంధనలను పాటించకుండా కుంటలోని మట్టిని జేసీబీని సహాయంతో 30 నుంచి 40 ఫీట్ల వరకు లోతుకు తవ్వుకొని వేలాది ట్రిప్పుల ట్రాక్టర్ల మట్టిని భూమిలో పోసుకొని మూడు నుంచి నాలుగుఫీట్ల ఎత్తు వరకు పెంచుకున్నారు. కుంకుడుపాముల-రామన్నపేట తార్ రోడ్డుకు ఆనుకుని ఉన్న ఈ కుంట ప్రస్తుతం అత్యంత ప్రమాదకరంగా మారిందని చెప్పొచ్చు.రోడ్డుకు మూలమలుపులోనే ఉన్న ఈ కుంటలో అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయి.15 ఏండ్ల కింద ఒక ఆర్టీసీ బస్సు అదుపుతప్పి ప్రమాదవశాత్తు ఈ కుంటలోకి చొచ్చుక పోయింది. అప్పట్లో లోతు తక్కువగా ఉండడంవల్ల ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు.అలాంటి ప్రమాదమే ఇప్పుడు ఏర్పడితే దాన్ని నష్టం ఎలా ఉంటుందో ఊహించడం కష్టమే. కొందరు అక్రమార్కులు తమ ఇష్టానుసారంగా కుంటలను తొవ్వేస్తూ మట్టి తరలిస్తూ కుంటలను ధ్వంసం చేస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తమకు పట్టినట్లుగా వ్యవహరించడం దారుణమని ఆరోపణలు ఉన్నాయి. గ్రామంలో అందరూ ఉంటారు, అందరూ చూస్తూనే ఉంటారు, అక్రమాన్ని ఆపే ప్రయత్నం ఎవరు చేయడం లేదన్నది నగ్నసత్యం. స్థానిక ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోగా సహకరిస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఈ కుంటలోని మట్టిని తవ్వుతున్న సమయంలో వేర్వేరు సందర్భాలలో గ్రామానికి రెండు సార్లు గ్రామానికి వచ్చిన ఆర్ఐ మట్టి తోవద్దని మాటవరుసకు చెప్పారే గాని, గట్టిగా చెప్పలేదని, ఎలాంటి కఠిన చర్యలు కూడా తీసుకోలేదని కొందరు గ్రామ ప్రజలు ఆరోపించారు. సుమారు రెండెకరాలు ఉన్న ఈ కుంట వేసవి సమయంలో మూడు నుంచి నాలుగు నెలల పాటు నీరు లేకుండా ఉండి పశువులు, గొర్రెలు, మేకలు మేయడానికి పచ్చి గడ్డి పుష్కలంగా లభించేదని, ఇప్పుడు పచ్చి గడ్డి దొరకకపోగా పశువులు అందులోకి వెళితే తిరిగిరాని పరిస్థితి ఏర్పడిందని అక్కడ పక్కనే పశువులు మేపుతున్న ఒక పశువుల కాపరి తన ఆవేదనను వ్యక్తం చేశారు.అందరూ పెద్దోళ్ళు మేము వద్దంటే ఊరుకుంటారా అని కొందరు గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ కుంటలోకి వచ్చే వరద కాలువను సైతం దారి మళ్లించారని గ్రామస్తులు తెలిపారు. ఏది ఏమైనా వర్షాకాలం వచ్చి పుష్కలంగా వర్షాలు కురిసే కుంటులోకి సమృద్ధిగా వరద నీరు చేరి కుంట చుట్టూ ఉన్న భూమి కృంగి జారిపోయి ఇప్పుడున్న కుంట మరింతగా విస్తరించే అవకాశం ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి కుంట మట్టిని లూటీ చేసిన వారిపై, సహకరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇకముందు ఏ గ్రామంలో కూడా కుంటలను ఎవ్వరు నాశనం చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుచున్నారు.



కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై పోరాటలకు సిద్ధంకావాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-మునుగోడు

అమెరికా దేశం చికాగో నగరంలో పెట్టుబడిదారుల తూటాలకు బలైన అమరుల త్యాగాలను రక్షించుకోవడానికి కార్మిక, కర్షకులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం మేడే వారోత్సవాల ముగింపులో భాగంగా మునుగోడు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం సీఐటీయూ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిగంటల కోసం ఆనాడు కార్మిక వర్గం చేస్తున్న పోరాటాలపై యాజమాన్యాలు చేసిన కాల్పుల్లో మరణించిన రక్తంలో నుండి పుట్టింది ఎర్రజెండా అని నాటి పోరాట స్ఫూర్తిని తీసుకొని నేడి కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న కార్మిక చట్టాల మార్పులకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం, ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయాలని సుప్రీంకోర్టు అనేకమార్లు సూచించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతూ దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. సామాజిక న్యాయం సాధించడానికి కార్మికులు సామాజిక ఆర్థిక పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు మిరియాల భరత్, సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, సీఐటీయూ నాయకులు యాసరాని శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా నాయకులు సాగర్ల మల్లేష్, వివిధ యూనియన్ల నాయకులు యాసరాని వీరయ్య, వేముల విజయ్, ఎర్ర అరుణ, అండాలు, పెద్దమ్మ, శంకర్ , తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు వేగవంతం చేయాలని రోడెక్కిన రైతులు

- ఎస్సై జోక్యంతో ఆందోళన విరమణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఆరుగలం కష్టించి పండించిన పంటను కల్లాలకు తరలించినప్పటికీ కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని, అనుకోకుండా కురుస్తున్న వర్షాలకు ధాన్యం తడిసి ముద్ద అవుతుందని మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో ఆదివారం రైతులు రోడ్డు ఎక్కి ఆందోళన చేశారు. ఆ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం వేసి రెండు వేల బస్తాలు మిల్లకు తరలించకుండా కొనుగోలు కేంద్రంలోనే ఉంచారు. శనివారం రాత్రి కురిసిన ఆకాల వర్షానికి గ్రామంలోని కేంద్రంలో 2000 ధాన్యంబస్తాలు తడవడంతో రైతులు ఆవేదనతో గ్రామ ఎంపీటీసీ కొంపల్లి సైదులు ఆధ్వర్యంలో రోడ్డెక్కి ధర్నా చేశారు. గత 10 రోజులు నుండి లారీలు రాకపోవటంతో కాంటలు పెట్టక పోవడంతో ధాన్యం రాశులు కుప్పలు తిప్పలుగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై సైదా బాబు అమ్మనుబోలు గ్రామానికి చేరుకొని పీఏసీఎస్ అధికారులతో మాట్లాడి కొనుగోలు కేంద్రాలకు వెంటనే లారీలు పంపించాలని తూకం వేసిన ధాన్యాన్ని తరలించాలని కోరడంతో స్పందించిన అధికారులు వెంటనే రెండు లారీలను పంపించారు. దీంతో ఆందోళన విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ కొంపల్లి సైదులు, బద్దం రాంరెడ్డి, ఉపసర్పంచ్ జాన్ రెడ్డి, కావటి పర్శరాములు సౌళ్ళ ఎల్లేష్, ఎల్లరెడ్డి రైతులు పాల్గొన్నారు.



బంగారు తెలంగాణలో బలవన్మరణాలు ఆగవా..?

- ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జనార్ధన్

యాదగిరిగుట్టరూరల్: బంగారు తెలంగాణలో, కేంద్ర మోడీ అచ్చేదిన్ పాలనలో రైతుల బలవన్మరణాలు ఎందుకు ఆగడం లేదని, రైతులు ఆత్మ-హత్యలు చేసుకోవడమే బంగారు తెలంగాణ,అచ్చేదిన్ పాలకుల విధానమా అని కేంద్ర మోడీ,రాష్ట్ర కేసీఆర్ ప్రభుత్వాలను ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్, అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్) జిల్లా ఉపాధ్యక్షుడు బర్మ బాబులు ప్రశ్నించారు.యాదగిరిగుట్ట మండలం మల్లాపురంలో ఆదివారం ప్రపంచ కార్మిక వర్గ పోరాటదినం 137 వ, మేడే(వారోత్సవాలు)ను సందర్భాన్ని పురస్కరించుకుని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు కర్రె పాండరి జండాను ఎగురవేశారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో జనార్ధన్,బాబులు పాల్గొని మాట్లాడుతూ, మార్చి, ఏప్రిల్ మాసాలలో కురిసిన అకాల వర్షాల వల్ల చేతికొచ్చిన వరి పంట మొత్తం తడిసి ముద్దైందన్నారు. లక్షల రూపాయలు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద మిత్తీలు తెచ్చి, కుటుంబం మొత్తం కష్టపడి పంట తీస్తే, ప్రభుత్వాల తప్పుడు విధానాల వల్ల అతివృష్టి, అనావృష్టి వలన రైతులు ఆర్థికంగా దివాలాతీసి, అప్పులపాలై, పంట నేలపాలైన స్థితిని చూసిన రైతు ఊపిరి తీసుకుంటున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం కోటమర్తి, మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం మెట్టిపల్లి,సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్,నిర్మల్ జిల్లా పెంబి మండలం గుమ్మన గ్రామాలలో పంట దిగుబడి కోసం చేసిన అప్పులు కుప్పై, వర్షం మూలంగా నాశనమైన వరి పంట ను చూసిన రైతుల గుండె వడ్ల కుప్పల మధ్యనే ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు, సబ్సిడీల రద్దు, అధిక ఎరువుల ధరలు రైతును ఆగం చేస్తుంటే, రైతుకు కనీస మద్దతు ధరలు లేక అప్పుల పాలైన పరిస్థితులలోనే ఈ ఆత్మహత్యలను, రైతుబంధు, పీఎం కిసాన్‌సమ్మాన్‌నిధి యోజన పథకాలేవీ రైతు ఆత్మహత్యలను ఎందుకు ఆపలేక పోతున్నాయో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు, రైతాంగానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి బేజాడికుమార్, ఏఐకేఎంఎస్ నాయకులు మోటే అంజయ్య, కారింగుల స్వామి, కర్రె లక్ష్మి, కళ్లెం బాలనర్సయ్య, చిక్కుడు రాజు, కారింగుల పెంటమ్మ, కె.నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఫకీర్ల సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులుగా షేక్‌యాకూబ్



నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్ర ఫకీర్ల కమ్యూనిటీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా భువనగిరి పట్టణానికి చెందిన షేక్ యాకూబ్ ఫకీర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తెలంగాణ రాష్ట్ర ముస్లిం ఫకీర్ల కమ్యూనిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం ఆదివారం భువనగిరి జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘం జాతీయ అధ్యక్షులు మహ్మద్ జాహంగీర్ పాషా ఫకీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు ఏడు లక్షలా ఎనభై వేలమందికి పైగా జనాభా కల్గిన ఫకీర్లను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఫకీర్లను ఓట్లకోసం మాత్రమే వాడుకొని, వదిలేస్తున్నారని ఆరోపించారు. ఫకీర్ల జీవితం సంచార జీవితం అని వారికి శాశ్వత జీవనవిధానం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.భారత దేశం గర్వించదగ్గ నాయకుడు మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్‌కలాం చిత్రపటాన్ని ఫకీర్ల ఇండ్లలో, బండ్ల మీద ఉండాలని ఆయన సూచించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ సలీం ఫకీర్, స్వచ్ఛంద సంస్థ నాయకులు కొడారి వెంకటేష్ పాల్గొన్నారు.



భైరపాక రచించిన ఆడియోసీడీని ఆవిష్కరిస్తున్న మహేందర్‌రెడ్డి

ఆలేరుటౌన్ : డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా యువకవి, రచయిత, గాయకులు భైరపాక రచించిన పాటను గంగరాజు బుచ్చమ్మ సమర్పణలో ఆడియోసీడీని ఆదివారం దినేష్ గార్డెన్‌లో గొంగిడి మహేందర్‌రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భైరపాక స్వామి తనమీద ప్రేమతో నా జన్మదినం పురస్కరించుకుకొని పాటను రాయడం అభినందనీయమని తెలిపారు. రచయిత భైరపాక, నిర్మాత గంగరాజు రామకృష్ణను ఆయన ఘనంగా సత్కరించారు.అంతకుముందు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి యాదగిరిగుట్టలోని తన నివాసంలో మహేందర్‌రెడ్డి జన్మదినం పాట వీడియోను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధికార ప్రతినిధి కోటగిరి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, టౌన్ ప్రధానకార్యదర్శి పత్తి వెంకటేష్, నాయకులు దయ్యాల సంపత్, ఎగ్గిడి లక్ష్మణ్, సిలివేరు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల నిరసన ర్యాలీకి నిరుద్యోగులు తరలిరండి

నవతెలంగాణ-రామన్నపేట

ఈనెల 8న హైదరాబాద్ సరూర్‌నగర్ మైదానంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే నిరుద్యోగ నిరసన ర్యాలీ నిరుద్యోగులు అధిక సంఖ్యలో తరలాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ ఇన్‌చార్జి కొండేటి మల్లయ్య పిలుపునిచ్చారు.ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.బీఆర్ఎస్, ముఖ్యమంత్రి కేసీఆర్ అవలంబిస్తున్న పాలన వైఫల్యాలను ఖండిస్తూనే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని, నోటిఫికేషన్లు విడుదల చేయాలని మొదటి నుంచి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, పట్టణ అధ్యక్షుడు ఎండి జమీరుద్దీన్, ఎండి ఏజాస్, గురుకు శివ, నోముల లింగస్వామి, గాదె నరసింహ, మహేశ్వరం అశోక్, సంగిశెట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.



టూ టౌన్ సీఐగా పీఎన్‌డీ ప్రసాద్

నవతెలంగాణ-నల్లగొండ



నల్లగొండ రెండవ పట్టణ సీఐగా పీ. నాగదుర్గ ప్రసాద్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన కోదాడ సీఐగా పనిచేస్తూ నల్లగొండ టూ టౌన్‌కు బదిలీ అయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ చంద్రశేఖర్‌రెడ్డి గద్వాల సీసీఎస్‌కు బదిలీ కావడంతో ఆ స్థానంలో నాగదుర్గ ప్రసాద్‌ను నియమించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. బాధ్యతలు స్వీకరించిన సీఐకు టూ టౌన్ ఎస్ఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, రూరల్ ఎస్సై కంచర్ల భాస్కర్‌రెడ్డి, ఎస్సైలు సైదులు, సంపత్ , సిబ్బంది అభినందనలు తెలిపారు. అనంతరం డీఎస్పీ నరసింహారెడ్డిని సీఐ మర్యాదపూర్వకంగా కలిశారు.

సంఘర్షణ సభకు నిరుద్యోగులు తరలిరావాలి

నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 8న హైదరాబాద్ ఇండోర్ స్టేడియంలో జరిగే నిరుద్యోగుల సంఘర్షణ సభకు నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ సభకు నిరుద్యోగులు, యువత అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో మాజీ వార్డు సభ్యులు గుణగంటి రాజుగౌడ్, నాయకులు ఎండి.యూసుఫ్ జానీ, అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి, కోట పుల్లయ్య, కొత్తపల్లి సైదులు, భయ్యా ముత్తయ్య, కొత్తపల్లి ఎల్లయ్య మాజీ శివ, మాచర్ల బాబురావు, పందిరి శ్రవణ్, రవి, జిల్లా చందు, మనీ సాయి పాల్గొన్నారు.

మల్లయ్య మెడికల్ ఖర్చులు ప్రభుత్వమే భరించాలి

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి నారిఐలయ్య

నవతెలంగాణ-నల్లగొండ



ఉపాధి పని చేస్తున్న సమయంలో ట్రాక్టర్ కాలుపై వెళ్లి గాయపడిన దెండె మల్లయ్యకు వైద్య ఖర్చులతో పాటు గాయం బాగై పనికి వెళ్లే వరకు వేతనాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కాలుకు గాయమై పద్దెనిమిది కుట్లు పడి నల్లగొండ ప్రభుత్వ హస్పటల్‌లో చికిత్స పొందుతున్న ఉపాధి కూలీ దెండె మల్లయ్యను వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధి బృందం పరమర్శించారు. ఈ సందర్భంగా నారిఐలయ్య మాట్లాడుతు పనిచేసిన సందర్భంగా ఎలాంటి ప్రమాదం జరిగిన ఆ కూలీ చికిత్సతో పాటు బాగయ్యే వరకు మందులు రోజు 272 రూపాయలు ప్రభుత్వం ప్రకటించిన విధంగా కట్టించాలని చట్టంలో ఉన్న విధంగా అమలు చేయాలని అధికారులను కోరారు. ఇప్పటి వరకు ప్రమాదానికి గురైె నల్లగొండ హస్పటల్స్ చికిత్స పొందుతున్న కార్మికున్ని సంబంధిత అధికారులు చూడక పోవడం చేస్తుంటే కార్మికుల యడల ఉపాధి చట్టం యడల ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో దిన్ని బట్టి అర్ధమవుతున్నదని విమర్శించి ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులపై చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు దండంపల్లి సరోజా, గండమల్ల రాములు,మన్నే బిక్షం, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



ప్రయివేట్ వైద్యులు పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇషా కంటి ఆస్పత్రిని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. వైద్యంతోపాటు కంటికి సంబంధించిన నాణ్యమైన పరికరాలు రోగులకు అందించాలని సూచించారు. డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, స్వాతి మాట్లాడుతూ నల్లగొండ ఉమ్మడి జిల్లాలోనే మొట్టమొదటిగా జిల్లా కేంద్రంలో నల్లగుడ్డు మార్పిడి చికిత్స ఆస్పత్రిలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఇంజక్షన్ లేకుండా చుక్కల మందు వేసి కంటి ఆపరేషన్ చేస్తామని తెలిపారు. ఆస్పత్రి నందు మూడు నెలలు ఉచిత ఓపీ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, సీపీఐ(ఎం) నాయకులు సయ్యద్ హాశం, పుచ్చకాయల నర్సిరెడ్డి, కౌన్సిలర్ ఊట్కూరి వెంకట్ రెడ్డి, రావుల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు, ఎమ్మెల్సీ కోటిరెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



అభివృద్ధిని చూసి పార్టీలోకి చేరుతున్నారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. మాడుగులపల్లి మండలం చిరుమర్తి గ్రామ సర్పంచ్ శ్రీశైలం, నలుగురు వార్డ్ మెంబర్లు, మాజీ వార్డ్ మెంబర్లు, మాజీ ఉప సర్పంచ్‌తో సహా 300 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారిని శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమ కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. బంగారు తెలంగాణ సాధన కోసం పాటుపడుతున్నట్టు తెలిపారు. కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పథకాలను చూసి ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు మోసిన్ అలీ, మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, గౌరవ ఎంపీపీ సలహాదారు పోకల రాజు, పాక్స్ చైర్మన్ జేర్రిపోతుల రాములుగౌడ్, సర్పంచులు పొరెడ్డి కోటిరెడ్డి, అల్లుబెల్లి గోవిందరెడ్డి, మారుతి వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ యాతం కళింగరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజావాణి రద్దు

- జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

అకాల వర్షాల కారణంగా అధికార యంత్రాంగం వరి ధాన్యం సేకరణ, కొనుగోళ్లలో నిమగ్నమై ఉనందున నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, పిర్యాదుదారులు ఈ విషయం గమనించాలని కోరారు.

రూ.1200 కోట్లతో అభివృద్ధి పనులు

నవతెలంగాణ-నల్లగొండ

1200 కోట్ల రూపాయలతో పట్టణంలో వివిధ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని 48వ వార్డులో 70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు డ్రైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ దత్తత నియోజకవర్గమైన నల్లగొండలో నియోజకవర్గ వ్యాప్తంగా 1200 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో అంతర్గత రహదారులను కూడా అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ యామా కవిత దయాకర్, సింగల్ విండో చైర్మన్ ఆలకుంట నాగరత్నం రాజు, సీనియర్ నాయకులు బకరం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

లచ్చీరామ్‌నాయక్ ఆశయ సాధన కోసం పోరాడుదాం

- తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొర్ర శంకర్‌నాయక్
- ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ సక్రునాయక్

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్



ఆంగోతు లచ్చిరాంనాయక్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొర్ర శంకర్‌నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ సక్రు నాయక్ అన్నారు. ఆదివారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో ఆంగోత్ లచ్చిరాం నాయక్ ఏడవ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల కోసం గిరిజనుల కోసం అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో ముందున్నారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు మేరావత్ మునినాయక్, రామారావు, గిరిజన నాయకులు నాగేశ్వరరావు, ఆంగోత్‌రెడ్డా నాయక్, వల్లభాయి అశోక్, భాషా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కార్పెంటర్స్ కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-మిర్యాలగూడ



శ్రీ విశ్వకర్మ కార్పెంటర్స్ యూనియన్ సంఘం ఆఫీసులో సంఘ వ్యవస్థాపకులు అన్న భీమోజు మదనాచారి 85వ జయంతి కార్యక్రమం యూనియన్ ఉపాధ్యక్షులు పర్వతం బ్రహ్మాచారి తరుబోజు యాదగిరి చారి చేతులమీదుగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు దేవులపల్లి అశోక్ చారి మాట్లాడుతూ యూనియన్ వ్యవస్థాపకులు అన్న బీమోజు మదనాచారి 85వ జయంతి సందర్భంగా ఇద్దరు నిరుపేదలైన కార్పెంటర్స్ కుటుంబాలకు కుట్టు మిషన్స్ ద్వారా ఉపాధి పొందేందుకు ఆర్థిక సాయాన్ని అందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొప్పోజు వెంకటాచారి , ముఖ్య సలహాదారులు పెంటపాటి వెంకన్న, సహ కార్యదర్శులు నర్సింగోజు రామాచారి, దేవులపల్లి గిరి చారి, సలోజు చంటి చొల్లేటి నాగచారి, నారబత్తుల వెంకన్న, నరసింహాచారి, కొప్పోజు వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకుపోతాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ-కేతపల్లి



చికాగో అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకుపోతామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు. కేతేపల్లి మండలంలోని చీకటిగూడెం గ్రామంలో మేడే దినోత్సవంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కందాల ప్రమీల మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పనిదినం కోసం చికాగో అమరవీరులు చిందించిన రక్తంను స్ఫూర్తిగా తీసుకొని కార్మికుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, రైతు సంఘం జిల్లా నాయకులు కోట లింగయ్య, మండల కార్యదర్శి చింతపల్లి మారయ్య, నాయకులు సాధే నాగయ్య, ఏ.సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌పై యుద్ధం చేద్దాం

- ప్రియాంకా గాంధీ సభకు తరలిరండి

నవతెలంగాణ-నకిరేకల్



ఈనెల 8న హైదరాబాదులోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించే నిరుద్యోగ యువ సంఘర్షణ సభకు తరలిరావాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాటినుండి నిరుద్యోగులపై నిర్లక్ష్య వైఖరి పెరిగిపోయిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుపై మాట్లాడిన తీరు హస్యాస్పదమన్నారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కృషితోనే బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పూర్తయిందన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి, యాస కర్ణాకర్‌రెడ్డి, బొప్పని యాదగిరి, బడుగుల చంద్ర శేఖర్‌యాదవ్, కొమ్ము యాదయ్య, కొండ అంజమ్మ సిరిగి జ్యోతి, ఆవుల వేణు, మాచర్ల సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

యువతరం యాప్‌ను సద్వినియం చేసుకోవాలి

- గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ గుత్తా అమిత్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



యువతరం యాప్‌ను నిరుద్యోగులు సద్వినియం తీసుకోవాలని గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి అన్నారు. గుత్తా యాప్ విద్యార్థి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ సాధనలో కరదీపిక వంటిదని పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో ఏర్పాటు చేసిన యాప్‌ను మహాత్మా గాంధీ యూనివర్సిటీ వీసీ సీహెచ్.గోపాల్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమిత్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ఉద్యోగ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువత కోసం ఫ్రీ ఆన్‌లైన్ కోచింగ్ అందించేందుకు తమ ట్రస్ట్ నల్లగొండ యువతరం అమిత్ గుత్తా యాప్‌ను రూపొందించిందన్నారు. అన్ని పోటీ పరీక్షల నిరుద్యోగ యువతకు ట్రస్ట్ అధ్వర్యంలో ఉచిత కోచింగ్‌లు అందిస్తున్నామని, ఇపుడు ఆన్ లైన్‌లో ఫ్రీ కోచింగ్ కోసం యాప్ అందుబాటులోకి తెచ్చామన్నారు. నిరుద్యోగ యువత యాప్‌ను సద్వినియోగం చేసుకొని ఉద్యోగ సాధనలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ వీసి సీహెచ్. గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాల విద్యార్థులకు ఇలాంటి ఉచిత యాప్‌లు ఎంతో ఉపయోగపడతాయని నిరుద్యోగులు వీటిని సద్వినియం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు శ్రావణ్‌కుమార్, కౌన్సిలర్లు యామ దయాకర్, బషీరుద్దీన్, ఆర్య వైశ్యులు సంఘం జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, ఆయితగాని స్వామిగౌడ్, కంచరకుంట్ల గోపాల్‌రెడ్డి, హరికృష్ణ, ఫ్యాకల్టీ శ్రీనివాస్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు నిరుద్యోగులు భారీగా తరలొచ్చారు.

కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ వెంకటేశం మృతి

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలం సుంకేనేపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ మర్రి వెంకటేశం మృతికి కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి కాంగ్రెస్ జెండాను కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు. సర్పంచిగా, ఎంపీటీసీగా ఆయన ప్రజలకు నిస్వార్థంగా సేవలందించారన్నారు. అంతిమ యాత్రలో పాల్గొని స్వయంగా పాడే మోశారు.

ఎంపీటీసీ మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే

అనారోగ్యంతో మృతి చెందిన ఎంపీటీసీకి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సంతాపం తెలిపారు. చిట్యాల మండలం సుంకేనపల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ మర్రి వెంకటేశం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని ఆదివారం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, సంతాపం తెలిపారు. అంతిమయాత్రలో ఆయన పాల్గొన్నారు. ఆయన వెంట సుంకనపల్లి గ్రామ సర్పంచ్ కక్కిరేణి బొందయ్య, తదితరులున్నారు.

సమస్యలను పరిష్కరించాలని మట్టి పని చేస్తూ నిరసన

నవతెలంగాణ-నల్లగొండ



ఐకేపీ, వీఓఏల సమస్యలను పరిష్కరించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించలని సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తిప్పర్తి మండల కేంద్రంలో వీవోఏ 21వ రోజు సమ్మెలో భాగంగా మట్టి పని చేస్తూ రోడ్డు చదును చెస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మట్టి పనికి పోయిన వారికి ఈరోజుల్లో 500 నుండి 800 రూపాయలు రోజు కూలి వస్తుందని, వీఓఏలకు రోజుకు 130 రూపాయలు వేతనం పడుతుందని ఆ వేతనంతో ఇల్లు ఎలా గడుస్తుందన్నారు. ప్రభుత్వం ఐకేపీ, వీఓఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు మంత్రాల మంగమ్మ, వీవోఏ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎలుక కోటిరెడ్డి, లెంకల వసంత, మల్లయ్య, రుమానా, సామ్రాజ్యం, అనిత, సైదులు, శృతి స్రవంతి, రేణుక, నాగమ్మ, నాగరాజు, అశ్విని, వసుమతి సైదులు, సువర్ణ, రమణ, జయమ్మ, యాదమ్మ, జయమ్మ, కాసింబి, పుష్ప, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలును వేగవంతం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

అకాల వర్షాలతో రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని ఏఐ కేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. అక్కడ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను గుర్తించి పరిహారం అందించాలని మధ్యధరార్ల దోపిడిని, కాంట తూకాల మధ్య మోసాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు బొంగరాల నర్సింహ, మామీడోజు వెంకటేశ్వర్లు, పిట్టల అనిల్, శ్రీనివాస్ రెడ్డి, రాములు, సైదులు, ఇంద్రమ్మ ఉన్నారు.

నిరుద్యోగ గర్జనను విజయవంతం చేయండి

నవతెలంగాణ-కట్టంగూర్



హైదరాబాద్‌లోని సరూర్ నగర్‌లో నేడు జరిగే నిరుద్యోగ నిరసన గర్జనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నకిరేకల్ నియోజకవర్గ పీసీసీ పరిశీలకులు మర్రి నిరంజన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కట్టంగూర్‌లో నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిరుద్యోగ నిరసన గర్జనకు ఏఐసీసీ కార్యదర్శి ప్రియాంకగాంధీ హాజరుకానున్నట్లు తెలిపారు. నిరుద్యోగులు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో సభకు తరలిరావాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. అనంతరం నిరుద్యోగ నిరసన గర్జన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది సుక్కయ్య, కేతేపల్లి పీఏసీఎస్ చైర్మెన్ బోళ్ళ వెంకట్‌రెడ్డి, కేతేపల్లి ఎంపీపీ పెరుమాళ్ళ శేఖర్, మాజీ ఎంపీపీ రెడ్డిపెల్లి వెంకటమ్మ సాగర్, కౌన్సిలర్ గాజుల సుకన్య, జిల్లా కార్యదర్శి మాద లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెరుకు యాదగిరి, నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పాట్నా హైకోర్టు స్టే బీసీలను కించపరచడమే

- బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపేందర్

నవతెలంగాణ-నల్లగొండ




బీహార్‌లో కుల గణాంకాలపై పాట్నా హైకోర్టు స్టే ఇవ్వడం బీసీల మనోభావాలను కించపరచడమేనని బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపేందర్ విమర్శించారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2021 సంవత్సరంలో జరగాల్సిన వెనకబడిన కులాల జనాభా లెక్కల సేకరణ కరోనా మహ్మమారి కారణంగా కేంద్ర ప్రభుత్వం వాయిదా వేస్తూ వస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నేటికీ కులగణన చేయకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మండల కమీషన్ సిఫారసులో భాగంగా ఎస్సీ, ఎస్టీ తరహాలో ఓబీసీలకు రాజకీయంగా రిజర్వేషన్లు కల్పిస్తూ నిర్ణయం తీసుకోవాల్సి ఉందని తెలిపారు. ఓబీసీలకు జరిగే అన్యాయంపై రాబోయే రోజుల్లో జాతీయ స్థాయిలో బీసీలు ఏకమై బీసీ జనాభగణనపై ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, మారోజు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


సారు వెలుగులు తేలేరా..!

- అప్పుడప్పుడు కాకుండా నిరంతరం కొనసాగించాలి
- ముఖ్యమంత్రి న్యాయం చేయాలి
- పీఎంఓల వేడుకోలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



పేదింట్లో వెలుగులు నింపేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని అప్పుడప్పుడు కాకుండా నిరంతరం కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలి. పీహెచ్సీలు, అర్బన్ హెల్త్ సెంటర్లలో తమకు అవకాశం కల్పించి కంటి వెలుగును కొనసాగించాలని పారామెడికల్ ఆప్తమాలిక్ ఆఫీసర్లు (పీఎంఓ)లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ఈనెల 31తో పూర్తి అవుతుండడంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలని, పీహెచ్‌సీలు, అర్బన్ హెల్త్ సెంటర్లలో తమను కొనసాగించాలని పారామెడికల్ అత్తమాలిక్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని లోయర్ ట్యాంక్ బండ్ నుండి ఇందిరాపార్క్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నల్లగొండ జిల్లా నుండి సుమారు 60 మందికిపైగా పీఎంఓలు ర్యాలీకి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన పలువురు పీఎంవోలు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి ఏ ప్రభుత్వం తమను గుర్తించలేదని కేవలం తెలంగాణ ప్రభుత్వమే తమను గుర్తించిందని పేర్కొన్నారు. దేశం గర్వించే విధంగా తెలంగాణ వైపు చూసేలా కంటి వెలుగు కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తుందని, అందులో తమను భాగస్వామ్యం చేయడం మాహభాగ్యంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఇంతటి సదవకాశాన్ని తమకు కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కంటి వెలుగుతో ఎందరో పేదల జీవితాలలో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని కంటి వెలుగుకే తమను పరిమితం చేయకుండా పిహెచ్సిలు, అర్బన్ హెల్త్ సెంటర్లలో కొనసాగిస్తూ పీఎంఓల జీవితాలలో కూడా వెలుగులు నింపాలని ముఖ్యమంత్రిని కోరుతున్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించడం ద్వారా తమతోపాటు ప్రజలకు న్యాయం చేకూర్చిన వారు అవుతారని, దీంతో అంధత్వ రహిత రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిపోతుందని అన్నారు. ఎవరు గుర్తించని తమను గుర్తించిన తెలంగాణ



ప్రభుత్వమే తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా యూనియన్ తరపు నుండి నల్లగొండ యూనియన్ ప్రెసిడెంట్ వల్లంకి శ్రీను, సునీల్‌బాబు, సత్యనారాయణ, దేవినాయక్, మాజీద్, జానయ్య, మహేష్, అనిత, ప్రశాంతి, ఆరోగ్య శ్రీహరి, గణేష్, వసీం, తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్లు తనిఖీ
నవతెలంగాణ-కోదాడరూరల్

మున్సిపాలిటీ పరిధిలోని తమ్మర గ్రామంలో ఉన్న వసుంధర రైస్ మిల్‌ని అదనపు కలెక్టర్ మోహన్‌రావు ఆదివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం ఎగుమతి త్వరగా చేయాలని, ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. వారి వెంట స్పెషల్ ఆఫీసర్ నడిగూడెం తహసీల్దార్ నాగేశ్వరరావు, కోదాడ తహసిల్దార్ శ్రీనివాస్ శర్మ, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ రామ్‌రెడ్డి, ఆర్ఐలు పోతుగంటి ప్రసాదు, వెంకట నగేష్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.





అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట

సోమవారం 08 మే 2023

నీట్ పరీక్షాకేంద్రాలను పరిశీలించిన కలెక్టర్
నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

నీట్ పరీక్షాకేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆదివారం సూర్యాపేటలోని ఎమ్మెస్సార్ సెంట్రల్ స్కూల్‌లో జరుగుతున్న నీట్ పరీక్షాకేంద్రాన్ని పరిశీలించారు.జిల్లాలోని సిటీ సెంట్రల్ స్కూల్, అంజలి స్కూల్, కాకతీయ హైస్కూల్, ఎమ్మెస్సార్ సెంట్రల్ స్కూల్ లలో నీట్ పరీక్షలకు మొత్తం 918 మంది అభ్యర్థులకు గాను 10 మంది పరీక్షకు హాజరు కాలేదని, 908 హాజరయ్యారని నీట్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ప్రభాకర్ వివరించారు. పరీక్ష కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.





డాక్టర్ ప్రేమ్‌సింగ్ సేవలు మరువలేనివి
నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోనే పద్మశాలి కళ్యాణ మండపంలో డాక్టర్ ప్రేమ్ సింగ్ సంస్కరణ సభ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ఎంపీ వైద్యుల సంఘం డివిజన్ అధ్యక్షుడు మన్సూర్ అలీడాక్టర్ ప్రేమ్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హుజూర్ నగర్ పట్టణ నివాసి మేళ్లచెరువు మండలంలో ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్‌గా పనిచేస్తున్న ప్రేమ్ సింగ్ ఇటీవల కాలంలో ఆకస్మికంగా మృతి చెందారని, ఆయన పేదలకు చేసిన సేవలు మరువలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లి మండల ఆర్ఎంపీ సంఘం అధ్యక్షుడు శంషుద్దీన్, సన్నిధి వెంకటేశ్వర్లు, అంజి , నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపోరాటాలే లక్ష్యంగా ముందుకెళ్తాం
నవతెలంగాణ-నేరేడుచర్ల

ప్రజా సమస్యల పరిష్కారం కోసం, కార్మికుల హక్కుల కోసం పోరాటాలే లక్ష్యంగా ముందుకుసాగుదామని సీపీఐ జిల్లా నాయకులు ధూళిపాళధనుంజయనాయుడు పిలుపునిచ్చారు.ఆదివారం నేరేడుచర్ల మండలంలోని గంటవారి గూడెం, బోడలదిన్నె గ్రామాల్లో సీపీఐ, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో జరిగిన మేడే కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పోరాడి ప్రాణాలర్పించి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగుచట్టాలుగా చేసి కార్మికులను బానిసలుగా చేసే కుట్ర చేస్తుందన్నారు.ఈ కుట్రను తిప్పికొట్టేందుకు మేడే స్ఫూర్తితో పోరాటాలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు.దేశసంపదను అప్పనంగా తన అనుయాయులకు దోచిపెడుతున్న మోడీకి కార్మికవర్గ పోరాటాలతో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, కార్మిక సంఘాల నాయకులు దామరచర్ల సైదులు, ఎల్లబోయిన నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠ
నవతెలంగాణ-చిలుకూరు

బొడ్రాయి ప్రతిష్ట అనేది మహాలక్ష్మి అంశా అని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని కొత్త చిలుకూరు గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్టలు నిర్వహించిన సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి తెలంగాణలో తెలంగాణ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. మహిళలు తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



అలుపెరుగని పోరాటాలకు సిద్ధం కావాలి
నవతెలంగాణ-పెన్‌పహాడ్

అలుపెరుగని పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ విజ్ఞప్తి చేశారు. మేడే వారోత్సవాలలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఆ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఎర్రజెండా ఎగరవేసి మాట్లాడారు. నాటి చికాగో అమరవీరుల స్ఫూర్తితో నేడు దేశంలో బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన 12 గంటల పని విధానానికి వ్యతిరేకంగా కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు రణపంగ బుచ్చిరాములు, షేక్ అబ్బూరు, నాయకులు రణపంగ సాలయ్య, మామిడి బిక్షం, బట్టిపల్లి ముత్తయ్య, లొడంగి మధు, రణపంగ అనిల్, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



అగ్నిలో వరిధాన్యం పోసి రైతుల నిరసన
నవతెలంగాణ-రాజపేట

మండలంలోని పారుపల్లి గ్రామంలో మోత్కుపల్లి కుమార్, గుజ్జుల జయమ్మ తమ వరి ధాన్యాన్ని ఆదివారం ట్రాక్టర్ లోడ్ రైస్‌మిల్‌కు తరలించారు.అనంతరం మిల్లు యజమానులు ధాన్యంలో మాయిశ్చర్‌లేదని, ధాన్యం తడిసిపోయిందనడంతో ట్రాక్టర్‌ను తీసుకెళ్లారు.అనంతరం అగ్నిలో ధాన్యం పోసి నిరసన తెలిపారు.ప్రభుత్వం తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని చెబుతుంటే మిల్లు యజమానులు ట్రాక్టర్లను వెనక్కు పంపడంలో అంతర్యమేమిటని రైతులు ప్రశ్నించారు. అకాల వర్షానికి మండలంలోని ప్రతి ఒక్క రైతు వడగండ్ల వానకు నష్టపోయామన్నారు.అయినప్పటికీ కొన్ని ట్రాక్టర్ల లారీల లోడ్లు పెట్టుకొని పాస్ చేస్తున్నారన్నారు. కొన్నింటిని మాత్రమే ఎందుకు వెనక్కు పంపుతున్నారని ప్రశ్నించారు.వ్యవసాయ అధికారులు,పీఏసీఎస్ అధికారులు మిల్లర్లతో మాట్లాడి రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బండ తిరుపతి, జూకంటిరాములు ,పుప్పాల యాదయ్య మధు, జయమ్మ ,బీరప్ప పాల్గొన్నారు.

కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి

- కలెక్టర్ వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ధాన్యం కొనుగోలు అనంతరం వెంటనే మిల్లులకు తరలించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు.ఆదివారం మధ్యాహ్నం సూర్యాపేటలోని రామకోటితండా పీపీసీ ధాన్యం కొనుగోలు సెంటర్‌ను, శాంతినగర్‌లోని నవరత్నా బాయిల్డ్ రైస్ ఇండస్ట్రీస్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా రామకోటితండాలోని పీపీసీ ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ధాన్యాన్ని వెంటనే మిల్లులకు రవాణా చేయాలని అధికారులు పటిష్ఠ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు.అక్కడి నుండి సూర్యాపేట శాంతినగర్‌లోని నవరత్న బాయిల్డ్ ఇండస్ట్రీని తనిఖీ చేశారు.అక్కడ జరుగుతున్న దిగుమతులను పరిశీలించారు.కేంద్రాల నుండి ఎప్పటికప్పుడు ధాన్యాన్ని షిఫ్టింగ్ చేయాలని రైస్ మిల్లుల వద్ద ధాన్యం అన్‌లోడింగ్ వేగంగా జరిగేలా చూడాలన్నారు. రైసు మిల్లులలో హమాలీల సంఖ్యను పెంచి ధాన్యం దిగుమతి వేగంగా జరిగేలా చూడాలన్నారు.ఆయన వెంట అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఉత్తమ విద్యాబోధన ఫలితమే నన్ను ఈ స్థాయికి చేర్చింది

- రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

నేతాజీ విద్యా మందిర్‌ను స్థాపించి నిరుపేద విద్యార్థులకు తక్కువఫీజుతో ఉత్తమ విద్యా బోధన అందించిన ఫలితమే నేడు తనను ఈ స్థాయికి చేర్చిందని నేతాజీ విద్యా మందిర్ వ్యవస్థాపకులు, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు.నేతాజీ విద్యా మందిర్ పాఠశాలకు చెందిన 1995-96 పదో తరగతి పూర్వ విద్యార్థులు తాళ్లగడ్డలో, 1998-99 పూర్వ విద్యార్థులు ట్రిబుల్‌ఆర్ ఫంక్షన్‌హాల్‌లో వేర్వేరుగా ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనంలో ఆదివారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నాడు తాము అందించిన ఉత్తమ విద్యా బోధనతో నేతాజీ విద్యా మందిర్ విద్యార్థులు నేడు జీవితంలో గొప్పగా రాణిస్తున్నారని అన్నారు. నాడు ఎంతో మంది విద్యార్థులకు విద్యాబోధన చేసి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన తనకు ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి జగదీష్ రెడ్డి లు ఉభయసభల్లో మాట్లాడే అవకాశాన్ని కల్పించారని అన్నారు.నేతాజీ విద్యామందిర్ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు వివిధ రంగాల్లో ముందుకు సాగడం గర్వనీయమన్నారు.తాను రాజకీయాల్లో ఉన్నప్పటికీ పాఠశాలను ఏనాడు నిర్లక్ష్యం చేయలేదని, విద్యార్థులకు ఉత్తమ విద్యా బోధన అందించేందుకు కృషి చేశానని, ఆ ఫలితమే నన్ను నా విద్యార్థులను మంచిస్థాయిలో ఉంచిందన్నారు.నేడు నేతాజీ విద్యా మందిర్ పూర్వ విద్యార్థులంతా సమ్మేళనాలు నిర్వహించుకుని కలుసుకొని పాఠశాల గొప్పతనాన్ని గుర్తు చేసుకోవడం అభినందనీయమన్నారు.పాఠశాల పూర్వ విద్యార్థులంతా కలిసికట్టుగా ఉంటూ ఒకరికి ఒకరు చేదోడు వాదోడుగా ఉండాలని అందుకు తన పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు.లి అనంతరం రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ దంపతులతో పాటు, నాడు విద్యా నేర్పించిన గురువులు వెస్లీ, వాణి, చంద్రకళ, విజయలక్ష్మి, భాను, నాగమణి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 1998-99 పూర్వ విద్యార్థులు సంద్రపాటి రవి, పతాని రవీందర్, ఊట్కూరి శ్రీనివాస్, రాపర్తి సతీష్, అనంతుల కిరణ్, పి.మోహన్, బైరు నాగేందర్, ఇరుగు కృష్ణ, అప్పల కిరణ్, సంధ్య, మాధవి, శ్వేత, కవిత, లక్ష్మి, 1995-96 పూర్వ విద్యార్థులు రాపర్తి సైదులు, రాపర్తి మహేష్, ఎస్.రవి, కాజా, వి సైదులు, విష్ణు, భిక్షం, శ్రీను, వసంత, శ్రీలత, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.



పోరాడి సాధించుకున్న ఉపాధిహామీచట్టాలను ఎత్తివేసేందుకు కేంద్రం కుట్ర

నవతెలంగాణ-నేరేడుచర్ల

కేంద్రంలో బీజేపీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధిహామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీను విమర్శించారు.ఆదివారం నేరేడుచర్ల మండలపరిధిలోని ఫత్తేపురం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకు కేంద్రం కుట్ర చేస్తుందన్నారు. చట్టం స్ఫూర్తికే విరుద్ధంగా నష్టం కలిగించే చర్యలకు పాల్పడుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములను కార్పొరేట్ బహుళ జాతి కంపెనీలకు అప్పనంగా కట్టబెడుతుందని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఏడాదికి రెండు కోట్లు ఇండ్లు కట్టి పేదలకు ఇస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం ఎనిమిదేండ్ల మోడీ పాలనలో ఒక్క ఇల్లు కూడా పేదలకు ఇవ్వలేదన్నారు. వామపక్షాల పోరాట ఫలితంగా పార్లమెంటు ఆమోదించిన అటవీ హక్కుల చట్టం గ్రామీణ ఉపాధి హామీ చట్టాలను అమలు చేయకుండా మోడీ ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా పోడు, సాగు దారులుగా ఉన్న ఆదివాసి గిరిజనులకు గిరిజన ఇతర పేదలకు భూమిపై హక్కు పత్రాలు ఇవ్వకుండా కార్పొరేట్ బహుళకంపెనీలకు ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం పేరుతో అడవులు పెంచడం పేరుతో విలువైన అటవీ భూములు ఇతర సంపదను కట్ట పెట్టాలని చూస్తుందన్నారు.వ్యవసాయ కూలీల కనీస వేతనాల జీవోలను సవరించి వేతనాలను పెంచడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. గ్రామీణ ఉపాధి హామీ నిధులను గత సంవత్సరం కేటాయించిన రూ.లక్ష కోట్ల నుండి రూ.60 వేలకోట్లకు బడ్జెట్ కుదించిందన్నారు.ఆధార్‌కార్డు, జాబ్ కార్డు బ్యాంక్ అకౌంట్ ఆన్లైన్ అనుసంధానం పేరుతో కోట్లాదిమంది పేదల పనిని తగ్గించి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి బుడిగే ధనుంజయ్‌గౌడ్, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు మచ్చ సోమయ్య, గ్రామ కార్యదర్శి మడుపు దేవయ్య వెంకన్న ,రాములు, లచ్చమ్మ,సైదమ్మ,వెంకటమ్మ,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



మరో యాదాద్రిగా మారుతున్న యర్రవరం

- స్వయంభు వెలిసిన బాల ఉగ్రనర్సింహస్వామి
- వేలాదిగా ఇతర రాష్ట్రాల నుండి భక్తులు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో స్వయంభూగా వెలిసిన బాలఉగ్ర నర్సింహ స్వామిని దర్శించుకోవడానికి వేలాదిమంది భక్తులు ఇతర రాష్ట్రాల నుండి వస్తుండడంతో యర్రవరం గ్రామం మరో వేదాద్రిగా మారుతుందా అనిపిస్తుంది. ముఖ్యంగా శుక్రవారం నాడు 30 వేల మందికిపైగా భక్తులు స్వామివారిని దర్శించుకుంటారని, మేళ్లచెరువు వెళ్లే ప్రధాన రహదారిపై 200 కార్లకు పైగా ఆగడంతో ట్రాఫిక్ జామ్ అయ్యి, వాహనదారులు వెనుదిరిగి మరో మార్గం గుండా వెళ్తారని భక్తులు తెలుపుతున్నారు. ఇది చాలు ఇక్కడ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవడానికి. దేవాలయ చరిత్ర గ్రామంలోని ఓ మహిళ ఒంటి మీదకి దేవుడు వచ్చి బాల ఉగ్ర నరసింహ స్వామిని వచ్చానని చెప్తే గ్రామస్థులు ఎవ్వరూ నమ్మలేదు. అనంతరం ఆ గ్రామంలోని 8 వ తరగతి చదివే బాలుడు పండు ఒంటి మీదకి దేవుడు వచ్చి సాక్షాత్తు బాల ఉగ్ర నరసింహుడు వైకుంఠం నుండి ఎర్రవరంలో వెలసినట్టు చెప్పాడు. అలా చెప్పి చేర్వుకట్ట దగ్గర ఉన్న దుళ్ళగుట్టను తవ్వితే ఆనవాళ్లు వస్తాయని ఆ బాలుని రూపంలో స్వామి చెప్పటంతో అతను చూపించిన దగ్గర ఆ బాలుడే స్వయంగా తవ్వగా ఆనవాళ్లు బయటపడ్డాయి. అంతేకాకుండా దూళ్లగుట్టపై ఏ రాయిని కదిలించిన దేవుని ఆకృతులు ఉండడం విశేషమని భక్తులు చెబుతున్నారు. అంతేకాకుండా అనేకమంది భక్తుల కోర్కెలు తీరడంతో ఇతర రాష్ట్రాల నుండి భక్తులు వస్తున్నారు. నిత్య అన్నదానం కూడా కొనసాగిస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా ఆంధ్ర, కర్నాటక ప్రాంతాల నుండి కూడా భారీగా అధిక సంఖ్య లో భక్తులు తరలి వస్తున్నారు.కిలో మీటర్లు దర్శనం కోసం భక్తులు బారులు తీరుతున్నారు. దర్శనం నాలుగైదు గంటలు పడుతుంది అని, వసతులు లేక మహిళలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. దేవాలయం నిర్మాణం కొరకు భారీగా భక్తులు విరాళాలు సమర్పిస్తున్నారు.



పనులు జరుగుతున్నాయి

ఆలయ చైర్మెన్ నలజాల జగన్నాథం

నన్ను ఈ యర్రవరం గ్రామ ప్రజలు అంతా కలిసి ఏకగ్రీవంగా ఆలయ చైర్మెన్‌గా ఎన్నుకున్నారు. ఆలయ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. కృష్ణ శిలతో ఆలయాన్ని నిర్మిస్తున్నాం. దాతలు వచ్చి విరాళాలు సమర్పిస్తున్నారు. ఆ బాల ఉగ్ర నరసింహ స్వామి వారిని దర్శించుకునేందుకు సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలి వస్తున్నారు. ప్రతి శుక్ర శని వారాల్లో వేలాదిగా భక్తులు తరలి వస్తారు.

ముదిరాజ్‌ల సంక్షేమం కోసం పాటుపడాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజుల సంక్షేమం కోసం పాటుపడాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఈదుల యాదగిరి అన్నారు.ఆదివారం జిల్లాకేంద్రంలోని 8వ వార్డులో ముదిరాజ్ సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ముదిరాజులు ఐక్యంగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.ముదిరాజ్‌లను బీసీ డీ నుండి బీసీఏ మార్చాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజుల సంక్షేమం కోసం చెరువులను మిషన్ కాకతీయ పేరుతో అభివృద్ధి చేసి మత్స్య సంపాదను భారతదేశంలోనే అత్యంత ఎగుమతి చేసే రాష్ట్రంగా అభివృద్ధి చేశారని తెలిపారు.ఈ సందర్భంగా 8వ వార్డు ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అధ్యక్షులుగా పోలబోయిన సైదులు, ప్రధాన కార్యదర్శిగా సారగండ్ల కోటేష్,గౌరవ సలహాదారులు ఇండ్ల శేఖర్,ఉరగాండ్ల నాగరాజుపిట్టల రోశయ్య,మరిపెద్దిలక్ష్మయ్య, ఉపాధ్యక్షులు నీరుడు రమేష్,నిమ్మరబోయిన శీను,గుండు మల్సూరు, కంటూ సతీష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వాకిటి సతీష్,సహాయ కార్యదర్శి ఏర్పుల ఉపేందర్, అంకిరెడ్డి నాగరాజు, బండాహిరి శ్రీను, పాండవుల భిక్షపతి, కార్యవర్గం గుంటిశ్రీను,మామిడిరాములు,మద్దెబోయిన రవిశంకర్, వనం మల్లయ్య వీరబోయిన నాగరాజు, వాకిటి నాగేశ్వరరావు,బెరిగలసతీష్,మణికంత, నీరుడు గంగరాజు, సారగండ్ల పరుశరాములు, ఉరుగండ్ల గోపాలరావు పాల్గొన్నారు.





గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలో పలు కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరవర రంగనాయక స్వామి దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం తిరుమల హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ శ్రీపతిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అదేవిధంగా నూతనంగా ఏర్పాటు చేసిన మాస్టర్ మైండ్ పాఠశాలను ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో ఇంగ్లీష్ మీడియం విద్యా బోధనతో పాఠశాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల యాజమాన్యం, వైద్య బృందం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి, సర్పంచ్ పొట్ట విజయ కిరణ్, ఎంపీటీసీ సింగారెడ్డి హిమబిందు సుమన్ రెడ్డి, డాక్టర్లు ప్రమీల, సందీప్, సిద్ధార్థ, సమత, చైతన్య, వినయ్ కుమార్, నికేష్, మాజీ ఎంపీటీసీ ఈర్ల అన్నపూర్ణమ్మ సీతారాంరెడ్డి, దేవాలయ చైర్మన్ కామిశెట్టి నరసింహారావు, పాఠశాల మేనేజ్మెంట్ నిడిగొండ గంగాధర్, తాడూరి రాజేష్, కుంటి గొర్ల భీముడు, బండి అనిత, కార్యదర్శి చలపతిరావు పాల్గొన్నారు.



చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

- పీఏసీఎస్ చైర్మెన్ ఆవుల రామారావు

నవతెలంగాణ-కోదాడరూరల్

రైతులు పండించిన చివర గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కోదాడ పీఏసీఎస్ చైర్మెన్ ఆవుల రామారావు అన్నారు. ఆదివారం పిఏసిఎస్ పరిధిలోని గుడిబండ, గణపవరం, తొగర్రాయి,తమ్మర బండ పాలెం గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల సెంటర్లను సిబ్బందితో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. నేటి వరకు 90 శాతం ధాన్యం కొనుగోలు పూర్తయిందని, మిగతా పది శాతం కూడా వీలైనంత తొందరగా రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తామన్నారు. తాలు, తేమా లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటించి రైతులు కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకువచ్చి సహకరించాలన్నారు. వాతావరణంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ టార్పాలిన్ పట్టాలను అందుబాటులో ఉంచుకొని సేకరించిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించే విధంగా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వట్టే సీతారామయ్య, బుర్ర చంద్రమౌళి, సిబ్బంది వీరబాబు, పవన్, సురేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



లచ్చయ్య మృతి బీఆర్ఎస్‌కు తీరనిలోటు
నవతెలంగాణ-పెన్‌పహాడ్

లచ్చయ్య మృతి బీఆర్ఎస్‌పార్టీకి తీరనిలోటని రాష్ట్ర ఉన్నత విద్యమండలి సభ్యులు, రాజకీయ విశ్లేషకులు ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. మండలంలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నక్క లచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం విషయం సంఘటన తెలుసుకొని కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అనంతరం లచ్చయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్, ధనియాకుల సత్యనారాయణ, రాచూరి ప్రతాప్, సైదులు, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బాలుమల్లు రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి
నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి డిమాండ్ చేశారు.సూర్యాపేట జిల్లాకేంద్రంలోని ఆయన నివాసంలో ఆదివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు.వర్షాలకు తడిసినధాన్యాన్ని కనీస మద్దతుధరకు ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.రేపు హైదరాబాదు సరూర్‌నగర్‌లో జరిగే నిరుద్యోగ బహిరంగసభకు ఐదువేల మందితో సూర్యాపేట నుండి బయలుదేరుతున్నట్టు చెప్పారు.ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ ప్రియాంకగాంధీ సాయంత్రం 4 గంటలకు సరూర్‌నగర్ వస్తున్నందున సూర్యాపేట నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమయపాలన పాటించి మధ్యాహ్నం 3 గంటల వరకు సరూర్‌నగర్ చేరుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో షఫీ, గోదాల రంగారెడ్డి, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.


కరపత్రం విడుదల
నవతెలంగాణ-అర్వపల్లి

ఈనెల 9న సూర్యాపేటలో భీమిరెడ్డి నర్సింహారెడ్డి ఎంసీఎ ఐయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 15 వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం తుంగతుర్తి డివిజన్ ఇన్‌చార్జి ఈదుల వీరపాపయ్య కరపత్రం విడుదల చేశారు..ఈ కార్యక్రమంలో సుధీర్,వేముల నర్సయ్య, ఎలుగూరి రమేశ్, ఆంజనేయులు, గణేష్, వెంకటేశులు పాల్గొన్నారు.

జననేత జన్మదిన వేడుకలకు హాజరుకావాలి

నవతెలంగాణ-ఆలేరురూరల్

అందరి ప్రియతమ నాయకుడు,జననేత, డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలోని కొల్లూరు గ్రామంలో కేసీఆర్ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం ఘనంగా నిర్వహిస్తున్నామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు కావున గ్రామ శాఖ అధ్యక్షులు సర్పంచులు, చైర్మెన్, వైస్‌చైర్మెన్, డైరెక్టర్లు,ఎంపీటీసీలు, రైతుబంధు సమితి కన్వీనర్లు,అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల,జిల్లా నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

యాదాద్రిభువనగిరి

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్టు విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష ఆదివారం నాటికి 271వ రోజుకు చేరింది.దీక్షకు కలకుంట్లకొమురయ్య, బండరీరాజు, కటకంనగేష్, కటకంప్రశాంత్, కటకంగణేష్, కటకంశివ, రచ్చనర్సింహులు, బత్తినిబలయ్య, మైలారంబలస్వామి, గణపురంనర్సింహులు మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో గాడిపల్లి శ్రవణ్, ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్యగౌడ్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ నరేందర్, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మెన్‌గా తనదైన ముద్ర వేస్తున్న మహేందర్‌రెడ్డి



- నేడు జన్మదిన వేడుకల సందర్భంగా

ప్రత్యేకకథనం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి శిష్యునిగా, వ్యక్తిగత కార్యదర్శిగా, సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన బీఆర్ఎస్ ఆలేరు ఉద్యమసారథిగా, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్‌గా తనదైన ముద్ర వేసుకుంటూ, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే రైతు బిడ్డగా, రైతు కష్టాన్ని ఎరిగి చైర్మెన్‌గా విధులు నిర్వహిస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి, తనదైన శైలిలో రాజకీయంగా ఆలేరు నియోజకవర్గంలో ముందుకు సాగుతున్నారు.

నేడు మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ఆలేరు నియోజకవర్గంలో గ్రామ, గ్రామాన బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు సోమవారం జరిగే గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీతకు భర్తగా ఎప్పుడు అండదండగా ఉంటూ, నియోజకవర్గంలోని ప్రతి ప్రజా సమస్యను పరిష్కరించే దిశగా, గొంగిడి మహేందర్ రెడ్డి కార్యకర్తలకు ప్రజలక అండగా ఉంటూ కష్ట సుఖాలలో నేనున్నానంటూ నియోజకవర్గ ప్రజలకు భరోసా ఇస్తున్న నాయకుడు గొంగిడి మహేందర్‌రెడ్డి. ప్రతినిత్యం నియోజకవర్గంలోని గ్రామగ్రామాన ప్రజల మధ్యన ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడు. ఉన్నది ఉన్నట్టు ముక్కు సూటిగా మాట్లాడే వ్యక్తిత్వం ఆయనది.40ఏండ్లుగా సింగిల్‌విండో డైరెక్టర్‌గా మొదలుకొని డీసీసీబీ చైర్మెన్‌గా,టెస్కాబ్ రాష్ట్ర వాయిస్‌చైర్మెన్‌గా అంచెలంచెలుగా, వివిధ పదవులు చేపట్టి, ఎదుగుతున్న తీరు ప్రశంసనీయం.ముఖ్యమంత్రి కేసీఆర్,పురపాలక, ఐటీశాఖ మంత్రి కేటీఆర్, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డికి, జిల్లాలోని 12 మంది శాసనసభ్యులకు, ఎమ్మెల్సీలకు, ఎంపీలకు నమ్మకంగా ఉంటూ తనకు అప్పగించిన బాధ్యతలను నిర్వర్తిస్తాడు.

ఎదిగే కొద్దీ ఒదిగి ఉండే మనస్తత్వం గొంగిడిది

ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కార్మిక సంఘం నాయకుడిగా కార్మికుల పక్షాన, యజమాన్యంతో మాట్లాడుతూ, పని చేస్తూ, తనదైన బాధ్యత నిర్వర్తిస్తున్నాడు.డీసీసీబీ చైర్మెన్‌గా రైతులకు అండదండగా ఉంటూ రైతుల పిల్లలు, ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్తున్న వారికి, చిరువ్యాపారులకు, వృత్తిదారులకు, డీసీసీబీ బ్యాంకు ద్వారా రుణసదుపాయం కల్పిస్తూ రూ.900 కోట్ల టర్నోవర్ అప్పులఊబిలో ఉన్న సహకారబ్యాంకును రాష్ట్రంలోనే రెండవ స్థానంలో నిలిచేలా బ్యాంకును లాభాలబాటలోకి తీసుకొచ్చారు.రైతులకు ధాన్యం కొనుగోలులో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు. రైతులకు, బ్యాంకు సిబ్బందికి, సేవలు మరింత చేరువ చేసేందుకు రైతుల వద్దకే బ్యాంకు అనే నినాదంతో ఏటీఎం వాహనాన్ని తీసుకువచ్చారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రైతుల సౌకర్యార్థం మరో ఆరు సహకారబ్యాంకు బ్రాంచ్‌లను ఏర్పాటు చేశారు.రైతునేస్తంగా మారారు.బ్యాంకు ఉద్యోగులకు సైతం సకాలంలో వేతనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటూ మహిసార్‌గా, అన్నగా అభిమానులను సన్నిహితులను సంపాదించుకున్నారు.గొంగిడి మహేందర్‌రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, డీసీసీబీ బ్యాంకు ఉద్యోగులు, అభిమానులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు కోరుకుంటున్నారు.

చౌటుప్పల్ అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధే తన లక్ష్యమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 6,19వ వార్డుల్లో ఆయన పర్యటించి వార్డుల్లో తిరుగుతూ సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీరోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణాలు, విద్యుత్ వైర్ల సమస్యలను త్వరలో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.వార్డుల్లో నెలకొన్న సమస్యలను అంచెలంచెలుగా పరిష్కారం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డిరాజు, వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, కౌన్సిలర్లు ఆలె నాగరాజు, కోరగోని లింగస్వామి, మార్కెట్ మాజీ చైర్మెన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు దండ అరుణ్‌కుమార్, ఢిల్లీ మాధవరెడ్డి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, బొంగు జంగయ్యగౌడ్, ఎంఎస్.గౌడ్, ముటుకులోజు దయాకరాచారి, గుండెబోయిన అయోధ్యయాదవ్, చెవగోని వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో మోడీసర్కార్‌ను గద్దె దింపాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు

కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరిరూరల్



ప్రభుత్వ రంగ పరిరక్షణ కోసం, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం మేడే స్ఫూర్తితో వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రజలకు పిలుపునిచ్చినారు.ఆదివారం భువనగిరి మండల పరిధిలోని బస్వాపురం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాల్లో భాగంగా జెండాను గ్రామసీనియర్ నాయకులు రాసాల వెంకటేష్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఐక్యతకు విఘాతం కలిగించే మతోన్మాద కార్మికవర్గ వ్యతిరేక మోడీ ప్రభుత్వాన్ని వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో గద్దె దింపాలని కోరారు. మోడీ ప్రభుత్వం పోతేనే కార్మికుల ప్రజలహక్కులను దేశాన్ని కాపాడుకోగలమన్నారు.కార్మికుల, ప్రజలు బాగు కోసం సంక్షేమం కోసం, కొత్త హక్కుల కోసం కొట్లాడిసింది పోయి ఉన్న హక్కుల పరిరక్షణ కోసం చట్టాల కోసం మోడీ ప్రభుత్వంలో పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న 8 గంటల పని ప్రభుత్వరంగాన్ని, భారత రాజ్యాంగాన్ని ఈ ప్రభుత్వం నాశనం చేయాలని చూస్తున్నదని,దీనికి వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు ప్రజలు ఐక్యంగా పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.మోడీ ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు వంటనూనె, గ్యాస్, పెట్రోలు ధరలు పెంచి సామాన్య మానవులకు నిత్యావసర వస్తువులు అందుబాటులో లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు పోరాటాలు చేసి తెచ్చుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేయాలనే కుట్ర చేస్తుందని, అడవి హక్కుల చట్టము, సమాచార హక్కు చట్టము కూడా లేకుండా చేయాలని చూస్తుందని, ప్రభుత్వ రంగమైన రైల్వే ఎల్ఐసి, పోస్టల్ టెలికాం లాంటి అనేక జాతీయ స్థాయి పరిశ్రమలను కార్పొరేట్ పెట్టుబడిదారులకు కట్టబెట్టాలని చూస్తుందన్నారు.ఈ ప్రభుత్వము సామాన్య ప్రజలను మరిచి కార్పొరేట్‌శక్తులకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. భారతదేశ వ్యాపితంగా మతోన్మాదాన్ని పెంచి పోషించి ప్రజల మధ్య చిచ్చును లేపి తన పాలను కొనసాగించాలని కుట్రలు చేస్తుందన్నారు.దీనికి వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా రానున్న కాలంలో బీజేపీని దేశంలో అధికారంలోకి రాకుండా నిలువరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి దయ్యాలనర్సింహ, మండలకార్యదర్శి వర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ, శాఖ కార్యదర్శి నరాల చంద్రయ్య,సీపీఐ(ఎం) గ్రామ నాయకులు ఉడత విష్ణు, మద్యపురం బాలనర్సింహ, మచ్చ భాస్కర్, ఉడుత సత్యనారాయణ, కొంద్రి వెంకటేష్, చిక్కుల చంద్రమౌళి, మచ్చమధు, ఎండి రహిమాన్,కె.శ్రీను పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షా ఫలితాల కోసం విద్యార్థుల ఎదురుచూపులు

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో 69 ప్రభుత్వ, ప్రైవేటుజూనియర్ కళాశాలలో ఉన్నాయి.ఇంటర్ పరీక్షా ఫలితాల కోసం విద్యార్థులు ఎదురుచూపులు చూస్తున్నారు. ఈనెల 10వ తేదీన ఇంటర్ ఫలితాలు వస్తాయని మొదట ప్రకటించారు. తర్వాత ఈనెల 13న మంత్రి మరోసారి ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటన విడుదల చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం 4684 మంది జనరల్ విద్యార్థులు ఒకజనరల్ విద్యార్థులు 1522 మంది ఒకేషనల్ విద్యార్థులు మొత్తం 6206 ప్రథమ సంవత్సర పరీక్షలు, ద్వితీయ సంవత్సరం 5569 జనరల్ విద్యార్థులు 1534 మంది ఒకేషనల్ విద్యార్థులు మొత్తము 7103 మంది పరీక్షలు రాశారు.ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదివిన వారు ఉన్నతచదువులు చదవడానికి మార్కులను బట్టి తమ కోర్సులను ఎంపిక చేసుకోవాలని నిర్ణయించుకుంటారు.మార్కులు ఆలస్యంగా వస్తే డిగ్రీ ఇతర కోర్సులలో సీట్లు దొరకడానికి కష్టంగా ఉంటుందని పేర్కొంటున్నారు.ప్రభుత్వం సకాలంలో ఇంటర్ పరీక్షల ఫలితాలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు కోరారు.

85 మంది కాంట్రాక్టు లెక్చరర్లు పర్మినెంట్

ఇంటర్మీడియట్ బోర్డ్ జిల్లా అధికారి రమణి

జిల్లాలో 119 మంది జూనియర్ కళాశాలలో కాంట్రాక్టు లెక్చరర్లుగా పనిచేస్తున్నారని, అందులో76 మంది జనరల్, 9 మంది వొకేషనల్ లెక్చరర్లు మొత్తం 85 మంది పర్మినెంట్ ఉద్యోగాలు పొందినట్లు ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా అధికారి రమణి తెలిపారు.మరో 34 మంది ప్రభుత్వ నిబంధనల వరకు ఎంపిక అయ్యే అవకాశం ఉందన్నారు.

రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి




నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని నారాయణపురం-వాయిళ్ళపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు మరమ్మతు పనులను పూర్తి చేయకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారు.ప్రజల ఓట్లను రాబట్టుకునేందుకు మునుగోడు ఉపఎన్నికలకు ముందు మరమ్మతుపనులను ప్రారంభించినా అధికారులు, ప్రజాప్రతినిధులు రోడ్డు మరమ్మతుపనులను పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలేశారు.దీంతో వాహనదారులే కాకుండా రోడ్డుకు ఇరువైపులా ఉన్న గృహ వినియోగదారులు నిత్యం దుమ్ము ధూళి కంకరరాళ్లదెబ్బలకు గురవుతున్నారు.ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం వల్లే సంబంధిత కాంట్రాక్టర్ పనులను పూర్తి చేయడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి..వెంటనే పూర్తి చేయాలి(డీవైఎఫ్ఐ నాయకులు కర్నాటి సుధాకర్) రోడ్డు మరమ్మతుపనులు పూర్తి చేయకుండా సంపూర్తిగా వదిలేయడం వల్ల ప్రయాణికులకు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.అనేక మంది వాహనదారులు ఈ రోడ్డుపై ప్రయాణిస్తూ కిందపడి గాయాలకు గురవుతున్నారు.రోడ్డుపై పోసిన కంకర రాళ్ళు ఒత్తుకొని ద్విచక్ర వాహనాలు పంచర్లకు గురవుతున్నాయి.స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని సంబంధిత కాంట్రాక్ట్ తోటి త్వరగా పనులు పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



తడిసి రంగు మారిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు.ఆదివారం నాడాయన మండలంలోని కొత్తగూడెం గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఐకేపీ, పీఏసీఎస్ కొనుగోలుకేంద్రాల్లో రైతులు పోసుకున్న వరిధాన్యం కుప్పలు అకాలవర్షానికి తడిసిపోతున్నాయన్నారు.అనేక ఇబ్బందులను తట్టుకొని పండించిన పంటను అమ్ముకునేందుకు వచ్చిన రైతులకు కొనుగోలుకేంద్రాల వద్ద తగినన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.అదనపుతూకం పేరుతో మోసాలకు పాల్పడితే సహించేది లేదన్నారు.ధాన్యం రాశులపై కప్పుకునేందుకు రైతులకు టార్పాలిన్లు పట్టాలు సరఫరా చేయాలన్నారు.తేమ శాతం లేదంటూ,తాలు పట్టాలంటూ ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు.వాతావరణం అనుకూలించనందున మ్యాచర్ 20,25 తేమ శాతం ఉన్న ధాన్యాన్ని తూకం వేయాలన్నారు.హమాలీల ఖర్చులు కొనుగోలు కేంద్రం నిర్వాహకులు భరించాలన్నారు.వరిధాన్యం తూకం వేసిన వారంలోగా రైతుల ధాన్యానికి చెల్లించాల్సిన డబ్బులు నేరుగా రైతు ఖాతాలోనే జమ చేయాలన్నారు.ఆయన వెంట రైతుసంఘం నాయకులు ఉడుత గాలయ్య,పీఏసీఎస్ డైరెక్టర్ చెరుకుపల్లి నర్సింహ, ముత్యాలు, నర్సింహ, గాలయ్య ఉన్నారు.

ప్రియాంకగాంధీసభను విజయవంతం చేయాలి

- డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించే ప్రియాంకగాంధీ సభలు విజయవంతం చేయాలని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్రె నరేష్ విజ్ఞప్తి చేశారు.ఆదివారం స్థానిక రహదారి బంగ్లాలో నిర్వహించిన యువజన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్, అసెంబ్లీ అధ్యక్షులు ఎండీ అవైస్ చిస్తి, పుట్టగిరీష్, ముచ్చల మనోజ్‌కుమార్‌యాదవ్, వాసు, మహేందర్, బుర్హాన్, ఫయాజ్, కొల్లోరి రాజు, పవన్, సుమన్, బాలస్వామి, మల్లేష్, సమీర్, గౌస్,సాయి, శ్రీధర్, అఫ్రోజ్, అమీర్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఆలేరు ఎస్‌హెచ్ఓగా వెంకటశ్రీనివాస్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు నూతన ఎస్‌హెచ్‌ఓ, ఎస్ఐగా అదనపు ఎస్‌హెచ్ఓగా విధులు నిర్వహిస్తున్న జి.వెంకట శ్రీనివాస్ ఆలేరు పట్టణ పోలీస్‌స్టేషన్ ఆవరణలో, ఇప్పటివరకు ఎస్ఐగా విధులు నిర్వహించిన ఎండి ఇద్రిస్ అలీ నుండి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్సైగా విధులు నిర్వహించిన ఇద్రిస్ అలీ హైదరాబాదులోని ఎల్బీనగర్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ పక్షాల నాయకుల సహకారం మరువలేనిదని చెప్పారు. విధులకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. అనంతరం ఇద్రిస్‌అలీ, వెంకటశ్రీనివాస్‌ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు యేలుగల కుమారస్వామి, మంగ వెంకటేష్, గుండు మధు, గుండు మహేందర్,కుళ్ల సిద్దులు, శ్రావణ్,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్‌గౌడ్, తూర్పుగూడెం సర్పంచ్ వంగాల శ్రీశైలం, ఆలేరు పట్టణ మాజీ సర్పంచ్ చింతకింది మురళి, ఆత్మ కమిటీ డైరెక్టర్ జల్లి నర్సింహులు,పట్టణ ప్రధానకార్యదర్శులు పాశికంటి శ్రీనివాస్,ఎస్.సంతోష్, పత్తి వెంకటేష్ ,పట్టణ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కూతాటి అంజన్‌కుమార్,అధికార ప్రతినిధి ముదిగొండశ్రీకాంత్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బెదరకోట దుర్గేష్,మోర్తాల రమణారెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు పూలశ్రవణ్,దయ్యాల సంపత్, ఫయాజ్,మాడిశెట్టి హేమేందర్ ,మహమూద్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు బింగి గణేష్, ఎర్రప్రశాంత్, సోషల్‌మీడియా కన్వీనర్ జమాల్, అందె నరేష్, కడకంచి నరేందర్ , పొన్నాల శ్రీకాంత్ , జూకంటి రాజు, జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, పోలీస్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యేతోనే ఆలేరు అభివృద్ధి

- జెడ్పీ మాజీ వైస్‌చైర్మెన్ గడ్డమీది పాండరిగౌడ్

నవతెలంగాణ-గుండాల



ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డితోనే సాధ్యమని,గత కొన్ని దశాబ్దాలుగా జరగని అభివృద్ధి ఎమ్మెల్యే సునీత నాయకత్వంలోనే జరిగిందని జెడ్పీ మాజీ వైస్‌చైర్మెన్ గడ్డమీది పాండరిగౌడ్ అన్నారు.శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఎమ్మెల్యే సునీత మహేందర్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి,ప్రజలకు అందుబాటులో ఉండి సంక్షేమ పథకాలు అందజేస్తూ ప్రజల్లో ఎంతో ఆదరణ పొందుతున్నారన్నారు.అది చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు సోషల్ మీడియా ద్వారా ఎమ్మెల్యేపై అసత్య ప్రచారం చేస్తున్నారని,అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.ఎమ్మెల్యే సునీత గ్రామాల్లో అన్ని విధాలా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో సీసీరోడ్లు,మురికి కాలువలతో పాటు ఇతర ఎన్నో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తున్నారని,రెండుసార్లు ఎమ్మెల్యేగా నియోజకవర్గ రూపురేఖలు మార్చారన్నారు.ప్రజల మద్దతుతో మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపు ఖాయం కావడంతో ఆమెను అడ్డుకోవడానికి ప్రతిపక్షాలు,ఓవర్గం మీడియా కుట్ర చేస్తున్నాయన్నారు.ప్రజలు,పార్టీ శ్రేణులు ఆ కుట్రలను తిప్పికొడతారన్నారు.ఎమ్మెల్యే సునీత మహేందర్‌రెడ్డికి సీఎం కేసీఆర్ ఆశీస్సులు ఉన్నాయని,నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండడంతో సీఎం కేసీఆర్ వద్ద ఎమ్మెల్యేకు మంచి పేరు ఉందని,దాన్ని ఓర్వలేకనే ఎమ్మెల్యే పై ఇలాంటి కుట్రలకు దిగుతున్నారని విమర్శించారు.రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే గొంగిడి సునీత హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు.

రాజకీయ లబ్ది కోసమే బీజేపీ నిరాహార దీక్షలు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపల్ లో అండర్ పాస్ నిర్మాణం కోసం చేపట్టే బీజేపీ చేసే దీక్షలు, రాజకీయ లబ్ది కోసమేని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ అన్నారు.ఆదివారం పట్టణ కేంద్రంలో పాలశీతలీకరణ కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ నాయకులు ఎమ్మెల్యే క్యాంపును ముట్టడించడం హాస్యపదమైన విషయమని తెలిపారు. అండర్‌పాస్‌లో ఇండ్లు కోల్పోయిన లబ్దిదారులకు,వారి ఖాతాలలోనూ డబ్బులు జమ చేశారన్నారు.ఇండ్లు కోల్పోయిన లబ్దిదారులకు ప్లాట్లు అందజేశారన్నారు. రాజకీయంగా రాష్ట్ర ప్రభుత్వవిప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డిలను ఎదుర్కోలేకపోవడంతో రాజీనామా చేయమనడం తగదని విమర్శించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణకు కాళేశ్వరం జాతీయహోదాను, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని, నిమ్స్‌గా ఉన్న ఎయిమ్స్ కొన్నేండ్లుగా పేద ప్రజలకు అందుబాటులో ఉండడం లేదన్నారు. అందుకు కిషన్‌రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఆలేరు మున్సిపల్ రూ.20 వేల కోట్ల అభివృద్ధితో పనులు చేస్తుంటే ఓర్వలేకనే విమర్శిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు.ఈ సమావేశంలో కౌన్సిలర్ బేతి రాములు, పట్టణ మాజీ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్, మాజీసర్పంచ్ చింతకింది మురళి, దాసి సంతోష్, జెల్లీ నర్సింహులు, పూల శ్రవణ్, ముదిగొండ శ్రీకాంత్, రమణారెడ్డి, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, మూర్చాల రమణారెడ్డి, ఎండి ఫయాజ్, జమాల్, టింకు,బింగి సంతోష్, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనాలి



మోత్కూర్:రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనకపోవడంతో అకాల వర్షాలతో కేంద్రాల్లో పోసిన ధాన్యం తడిసి మొలకెత్తిందని, ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, ఆలిండియా వీవర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ వనంశాంతికుమార్, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు.మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆపార్టీ ఆధ్వర్యంలో సందర్శించి ధాన్యం రాశులను పరిశీలించి రైతులను ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరుసగా కురుస్తున్న అకాల వర్షాలతో ధాన్యం రాశులు తడిసి మొలకెత్తాయని, ధాన్యం రంగు మారుతుందని తెలిపారు. రాశులపై కప్పడానికి రైతులకు టార్పాలిన్లు కూడా సరిగా అందించలేకపోవడం ప్రభుత్వ డొల్లతనానికి నిదర్శనమని విమర్శించారు. ఐకేపీ సెంటర్ ఏర్పాటు చేసిన స్థలం ఎత్తుపల్లాలు ఉండడంతో వర్షానికి ధాన్యం వరద నీటిలో కొట్టుకుపోయిందన్నారు.ధాన్యం తడిసి సకాలంలో కొనకపోవడంతో రైతులు రోజుల తరబడి పడిగాపులు పడుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ధాన్యం పోసిన స్థలం ఎత్తుపల్లాలుగా ఉండడంతో ధాన్యం అంతా వరద నీటిలో కొట్టుకపోవటంతో తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.సకాలంలో కొనుగోలు జరగకపోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు రాచకొండ కనకయ్య, మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, రైతులు శీల అంజమ్మ, నాగపురి నాగమ్మ, దొండ ఇస్తారి, నాగరాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

శ్రమశక్తి అవార్డు గ్రహీత కిషన్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆలేరురూరల్



మండలంలోని మందనపల్లి గ్రామానికి చెందిన పెయింటింగ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పంగ కిషన్‌కు ఇటీవల శ్రమశక్తి అవార్డు రావడంతో మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కందుల నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి ఫంగదశరథ, టౌన్ అధ్యక్షులు పుల్లూరు రవి, మండల కమిటీ మేస్త్రి యూనియన్ అధ్యక్షులు సిద్దులు, గ్రామ శాఖ అధ్యక్షులు సుంచు మహేందర్, నాయకులు కట్కూరి సిద్దులు, రమేష్ ,సతీష్, కరుణాకర్, రాజు, గోపి,రామచందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-మోత్కూరు



మోత్కూరు మండలం పాలడుగు గ్రామానికి చెందిన బరిగెల సాయిరామ్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును ఆదివారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లబ్దిదారునికి అందజేశారు.బీజేపీ మండల నాయకులు గుదె మధుసూదన్ విషయాన్ని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సీఎం సహాయ నిధి నుంచి రూ.60 వేలు మంజూరు చేయించగా ఆ చెక్కును బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అందజేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ యాదాద్రి జిల్లా అధక్షులు పీవీ.శ్యామ్‌సుందర్‌రావు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు రాధారపు మల్లేశం, నాయకులు గుదె మధుసూధన్, గోర్ల నరేందర్, బరిగెల రామనర్సింహ, పబ్బు రవి తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ నిరసన సభను విజయవంతం చేయాలి

- యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల సైదులు

నవతెలంగాణ-మునుగోడు



నేడు హైదరాబాదులో సరూర్ నగర్‌లో జరిగే నిరుద్యోగ నిరసన బహిరంగ సభను విజయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల సైదులు పిలుపునిచ్చారు. ఆదివారం మునుగోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల నుండి అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలం చెందారని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను ఏకకాలంలో భర్తీ చేస్తామని అన్నారు. నేడు నిరుద్యోగ నిరసన బహిరంగ సభకు నలగొండ జిల్లా నుండి నిరుద్యోగ యువత తరలివచ్చి నిరుద్యోగ నిరసన బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాటం వెంకన్న, నక్క వెంకన్న మినహాజ్, సాగరళ్ల శివ, పందుల నితిన్, తదితరులు పాల్గొన్నారు.

పలు శుభకార్యాల్లో పాల్గొన్న రామరాజుయాదవ్

నవతెలంగాణ-నల్లగొండ రూరల్

నల్లగొండ పట్టణం 06వ వార్డు శాంతి నగర్‌కి చెందిన ఆవుల రవి కుమార్ - ఆరతి ఆదివారం నూతన గృహ ప్రవేశం, వారి చిన్నారుల నూతన పట్టు వస్త్రాలకరణం మహోత్సవ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజుయాదవ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,10వ వార్డు కౌన్సిలర్ ఆంగోతు ప్రదీప్ నాయక్ ఆలకుంట్ల భూపాల్, ఆలకుంట్ల నాగరాజు, ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతును రాజును చేయడమే లక్ష్యం

నవతెలంగాణ-చండూరు



రాష్ట్రంలోని రైతులను రాజులు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో పండిన ప్రతి గింజకు మద్దతు ధరను కల్పిస్తూ కొంటుంతుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కొండాపురం, తెరెట్‌పల్లి, గట్టుపల్ గ్రామ రైతులకు అనుకూలంగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం రైతులకు ఎటువంటి ఇబ్బంది రానీయరని తెలిపారు. రైతు సేవా సహకార సంఘం అధ్యక్షురాలు కోడి సుష్మా వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, ఎంపీటీసీ గొరిగే సత్తయ్య, జిల్లా రైతు బందు సమితి సభ్యులు కోడి వెంకన్న, సర్పంచ్ వీరమళ్ళ శ్రీశైలం, డైరెక్టర్లు గిరి సత్తయ్య, తిరందాసు ఆంజనేయులు, అచ్చిన శ్రీనివాస్, డైరెక్టర్ ఘాన్సీరామ్, ఇడెం కైలాసం అవ్వారి శ్రీనివాసులు, మలిగ శ్రీశైలం, బరిగల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మీ పేదలకు వరం

నవతెలంగాణ-దేవరకొండ



కళ్యాణ లక్ష్మీ పేదలకు వరమని దేవరకొండ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పిఏపల్లి మండలానికి చెందిన 28మందికి రూ.28 లక్షలు, కొండమల్లేపల్లి మండలానికి చెందిన 16మందికి రూ.16లక్షలు, నేరడుగొమ్ము మండలానికి చెందిన 6మందికి రూ.6లక్షల కళ్యాణ లక్ష్మీ చెక్కులను, చీరలను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగల ప్రతాప్‌రెడ్డి, జడ్పీటీసీ కేతవత్ బాలు నాయక్, రైతు బంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ వెల్లుగురి వల్లపురెడ్డి, జడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లోకసాని తిరపతయ్య, వైస్ ఎంపీపీలు అర్వపల్లి నర్సింహ, అరేకంటి రాములు, కసర్ల వెంకటయ్య, పల్స వెంకటయ్య, రమావత్ తులిసిరామ్, తోటకురి పరమేష్, శీలం శేఖర్ రెడ్డి, ఎర్ర యాదగిరి, బొడ్డుపల్లి కృష్ణ, బషీర్, బావోజి, బోయ సుధాకర్, మద్దిమడుగు కర్ణయ్య, నేనావత్ శంకర్‌నాయక్, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

నవతెలంగాణ-వేములపల్లి



ఐకేపీ, సహకార సంఘాల్లో ఉన్న ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన శశిధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఉన్న ఐకేపి కేంద్రాన్ని ఎంపీపీ సందర్శించి పరిశీలించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తమ ధాన్యాన్ని తరలించి రోజులు గడుస్తున్నప్పటికీ కొనుగోలు నత్తనడకన సాగుతుందన్నారు. తరచుగా వస్తున్న వర్షాలతో ధాన్యం తడిసిపోతుందని, ఎలాంటి షరతులు లేకుండా తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. లారీలు రాక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని అధికారులు చొరవ తీసుకొని ధాన్యాన్ని త్వరితగతిన ఎగుమతి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చల్లబట్ల చైతన్య ప్రణీత్ రెడ్డి, సోమయ్య, సత్తిరెడ్డి, ఎస్కే.జానిమీయా, నరసింహ, బిక్షం, సైదమ్మ, వెంకటేశ్వర్లు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విరబూయనున్న.. విద్యా కుసుమాలు..

- నార్కట్‌పల్లిలో జూనియర్ కాలేజీతో మైలురాయి..
- నార్కట్‌పల్లి జూనియర్ కాలేజి నిర్వహణకు ఏర్పాట్ల పరిశీలన
- జూనియర్ కళాశాలలో సద్వినియోగం చేసుకోవాలి
- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



జాతీయ రహదారి వెంబడి కట్టంగూర్ నార్కట్ పల్లి, చిట్యాల మండలాల్లో పాఠశాల స్థాయికి విద్య పరిమితమై జూనియర్ కళాశాల లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ఆందోళన చెంది అందుబాటులో ఉన్న ప్రైవేట్ కళాశాలలో చదివించుకోవడం వారి ఆర్థిక, స్థితిగతులను బట్టి దూర ప్రాంతాలకు పంపి చదివించడమా పదో తరగతి స్థాయిలోనే మాన్పించడమా చేస్తూ వస్తున్నారు. నార్కట్ పల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు మంజూరు చేసి ఉద్యోగులను నియమించడంతో ప్రభుత్వపరంగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ఉచిత విద్యను అభ్యసించడానికి అవకాశాలు కలగడంతో ఈ ప్రాంతంలో విద్యా కుసుములు వీరబోయనున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నార్కట్ పల్లిలో జూనియర్ కాలెజితో మరో మైలురాయి..

నార్కట్ పల్లి మండల చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో కామినేని వైద్య కళాశాల, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, ఇప్పటికే కొనసాగుతున్నాయి. ఉన్నత విద్య అవకాశాలు మండల కేంద్రంలో ఉన్నప్పటికీ జూనియర్ కళాశాల లేకపోవడంతో ఈ ప్రాంతంలో ఉన్న బాలికలకు ఉన్నత విద్య భారంగా మారింది. కొంతమంది తల్లిదండ్రులు బాలికలను చదివించడానికి హాస్టలను ఆశ్రయించపటికి ఆర్థిక స్థితిగతులు బాగా లేకపోవడంతో విద్యా అవకాశాలు లేకపోవడంతో చదువును ముందుకు సాగించలేకపోయారు .నార్కట్ పల్లి లో జూనియర్ కాలేజి ఏర్పాటుతో విద్యాభివృద్ధికి మరో మైలురాయి.. ఏర్పడిందని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నార్కట్‌పల్లి జూనియర్ కాలేజి నిర్వహణకు ఏర్పాట్ల పరిశీలన

2023 - 2024 విద్యా సంవత్సరం నుంచి జూనియర్ కళాశాల నార్కట్ పల్లి పట్టణంలో ఏర్పాటు చేసేందుకు ప్రారంభించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వడంతో మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ నిర్వహణ కోసం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి మండల పరిషత్ అధ్యక్షులు సూది రెడ్డి నరేందర్ రెడ్డి లతో కలిసి విద్యార్థులకు అనువైన భవనాలను ఆదివారం ఆయన పరిశీలించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే బాలికలు, బాలురు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అనువైనటువంటి ప్రదేశంలో కళాశాల ఏర్పాటు కోసం ప్రత్యేకంగా చొరవ చూపారు గతంలో మండల కేంద్రంలో ఏఎంఆర్ ప్రవేట్ జూనియర్ కళాశాల భవనంలో సంత భవన నిర్మించేంతవరకు కళాశాల నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేయాలని . కళాశాల ప్రిన్సిపల్ ఇస్మాయిల్ కు ఆయన ఆదేశించారు.

జూనియర్ కళాశాలలో సద్వినియోగం చేసుకోవాలి

నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్ పల్లి మండలంలో నూతనంగా మంజూరు చేయించిన జూనియర్ కాలేజి నిర్వహణకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఏర్పాట్లను పరిశీలించి అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ , మండల కేంద్రంలోని ఏఎంఆర్ కాలేజి భవనంలో జూనియర్ కాలేజిని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు, నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని చిట్యాల, కట్టంగూర్, నార్కట్ పల్లి మండల విద్యార్థులు లబ్ధి పొందవచ్చని ఆయన అన్నారు, గత రెండు సంవత్సరాల నుండి జూనియర్ కాలేజి మంజురుకు సిఎం కేసీఆర్ ని కోరగా సిఎం కేసీఆర్ పెద్ద మనసుతో జూనియర్ కాలేజి మంజూరు చేశారని అన్నారు, నార్కట్ పల్లి జూనియర్ కాలేజి మంజూరు చేసిన సిఎం కేసీఆర్‌కి, విద్యాశాఖామాత్యులు సబితా ఇంద్రారెడ్డి కి, మంత్రులు కేటీఆర్, జగదీష్ రెడ్డికి ఆయన ధన్యావాదాలు తెలిపారు, గ్రామీణ ప్రాంత విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు, ఎం.పి.సి, బి.పి.సి, సి.ఈ.సి, హెచ్.ఈ.సి కోర్సులతో పాటు రెండు ఒకేషనల్ కోర్సులతో మొదటి సంవత్సరం విద్యాబోధన జరుగుతుందని, వచ్చే ఏడాదిలోపు నుతన భవనాన్ని మంజూరు చేసి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వ విద్య ను చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక పావని శ్రీధర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు వాజీద్ అలీ, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు యానాల అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెరువులో చేపలు మృతి

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలం వెలిమినేడులో గ్రామ పరిధిలో గల పెద్ద చెరువులో ఆదివారం పెద్ద ఎత్తున చేపల మృతి చెందాయి. ఈ సందర్భంగా వెలిమినేడు గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కావలి శ్రీనివాస్ చెరువును పరిశీలించి మాట్లాడారు. చేపల మృతితో మత్య కార్మికుల తీవ్రమైన నష్టం వాటిల్లిందని, చేపలు పట్టే సమయానికి చేపలు మృతి చెందడం వలన మత్స్యకారులు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. కంపెనీల నుంచి వచ్చే వ్యర్థాలు వల్ల చెపలు మృతి చెందాయని ఆరోపించారు. గతంలో కూడా ఊరు పక్కన ఉన్న జమ్మికుంటలో సుమారు 5 లక్షల రూపాయల చాపలు చనిపోయాయని, ఈసారి పెద్ద చెరువులో ఐదు టన్నుల వరకు చేపలు చనిపోయాయని, వీటి విలువ సుమారు 10 నుంచి 15 లక్షల రూపాయల నష్టం జరిగినట్టు తెలిపారు. తక్షణమే అధికారులు స్పందించి ముదిరాజ్ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పిట్టల శ్రీను, కార్యదర్శి బుట్టి పురుషోత్తం, డైరెక్టర్లు గుర్రం లింగస్వామి, బుట్టి లక్ష్మీనరసు, పిట్టల సత్యనారాయణ, సంఘ సభ్యులు పిట్టల భాష, బంటు శీను, గుర్రం కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భాస్కరరావు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలం కొత్తపేట గ్రామంలో శీతల పరమేశ్వరి, కొదండరామ, సీత, లక్ష్మణ అభయాంజనేయ, గణపతి శికర కీర్తి ధ్వజ స్తంబ ప్రతిష్ఠ కార్యక్రమానికి, చిల్లాపురం గ్రామంలో నిర్మించనున్న శ్రీ సీతా రామ లక్ష్మణ దేవాలయం నిర్మాణానికి జరిగిన భూమి పూజలో శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ ధనవత్ చిట్టిబాబు నాయక్, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ పులి జగదీష్, మండల పార్టీ అద్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, మిర్యాలగూడ మండల పార్టి ప్రధాన కార్యదర్శి పీఎస్‌కే.ప్రసాద్, పాక్స్ డైరెక్టర్ చంద్రకళ వెంకన్న, సర్పంచ్ బచ్చు లక్ష్మి దేవమ్మ సాయన్న, మల్లికంటి అనుష రేణు బాబు, చౌగాని బిక్షమ్ గౌడ్, బోగబోయిన రాజు, విక్టర్, గ్రామ శాఖ అద్యక్షులు బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లచ్చిరామ్ వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

గిరిజనుల ఆరద్యుడు బుడియా బాపు కుమారుడైన స్వర్గీయ ఆంగోతు లచ్చిరామ్ (సాధు) ఏడవ వర్ధంతి సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సాగర్ పట్టణ అధ్యక్షులు రమావత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ వద్ద వర్ధంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం అంగోతు లచ్చిరామ్ నాయక్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ నాయక్, శంకర్ నాయక్,కిషన్ నాయక్, అరుణ్ కుమార్,కిరణ్,లింగయ్య, పరమేష్,రమేష్,కోటి,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని పసునూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త దండిగా శంకర్ వెన్నెముక ఆపరేషన్ జరిగి హైదరాబాదులోని ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మండల కో ఆప్షన్ సభ్యుడు ఎస్కే. అబ్బాస్ ద్వారా విషయం తెలుసుకున్న నాంపల్లి జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి ఆదివారం ఆస్పత్రికి వెళ్లి శంకర్‌ను పరామర్శించి డాక్టర్ల ద్వారా ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో జెడ్పీటీసీతో పాటుగా దండీగ ముత్తయ్య, బీఆర్ఎస్ పసునూర్ యూత్ కమిటీ సభ్యులు శేఖర్ ఉన్నారు.

బీఆర్టీయూ వీఓఏల

జిల్లా అధ్యక్షులుగా చిలుముల దుర్గయ్య

నవతెలంగాణ-పెద్దవూర



మిర్యాలగూడ డివిజన్ కేంద్రంలో ఉన్న 17 మండలాల వీఓఏ మండల అధ్యక్షుల, వీవోఏల మిత్రులందరి సమక్షంలో ఆదివారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో బీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంజన్న సమక్షంలో నల్లగొండ జిల్లా నూతన బీఆర్‌టీయూ వీఓఏల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా పెద్దవూరకు చెందిన చిలుముల దుర్గయ్యను ఎంపిక చేశారు. కార్యదర్శిగా కప్పల లక్ష్మీ కోశాధికారిగా ఎడవల్లి పాపయ్యను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దుర్గయ్య మాట్లాడారు. వీఓఏ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానన్నారు.

మేడే స్ఫూర్తితో ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు

ఎనిమిది గంటల పని విధానం కార్మికుల హక్కుల కోసం ప్రాణాలర్పించిన మేడే అమరవీరుల స్ఫూర్తితో కార్మిక వర్గం ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం పిలుపునిచ్చారు. ఆదివారం మేడే వరోత్సవాలను పురస్కరించుకొని మునుగోడు మండల కేంద్రంలోని 2 వ వార్డులో సీపీఐ(ఎం) జెండాను పట్టణ శాఖ కార్యదర్శి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా బండా శ్రీశైలం హాజరై మాట్లాడారు. ఏ చట్టాలు లేని రోజుల్లో కార్మిక వర్గం పోరాడి ఎనిమిది



గంటల పని విధానం కొన్ని చట్టబద్ధ సౌకర్యాలు సాధించుకుందని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఉన్న చట్టాలు మార్చి కార్మిక హక్కులు కాలరాయాలను చూస్తుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం తిరగబడాలని పిలుపునిచ్చారు. ఒకపక్క నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతుంటే కార్మికుల నిజ వేతనాలు మాత్రం రోజురోజుకు తగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం భరితకించి ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటికరించడం ప్రజల మధ్య మతం పేరుతో భావిద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందుతుందని ఈ విషయాల పట్ల కార్మిక వర్గం జాగ్రత్త వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న, మండల కార్యదర్శి మిర్యాల భరత్, సీపీఐ(ఎం) మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, యాసరాని శ్రీనివాస్, వేముల లింగస్వామి , యాట యాదయ్య , పగడాల కాంతయ్య , సాగర్ల మల్లేష్, యాసరాని వీరయ్య, యాట రామస్వామి, యాసరాని శివ, యాసరాని వంశీ, యాసరాని శివ, యాట వంశీ, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం ఎస్సైగా శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-బొమ్మలరామారం



బొమ్మలరామారం ఎస్సైగా జి.శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం బాధ్యతలు చేపట్టారు. బొమ్మలరామారం పోలీస స్టేషన్ ఎస్ఐగా పనిచేస్తున్న ఎన్.వెంకన్న చౌటుప్పల్‌కు బదిలీ అయ్యారు.ఆయన స్థానంలో రాజపేట ఎస్సైగా పనిచేస్తున్న జి. శ్రీనివాస్‌రెడ్డి బొమ్మలరామారం బదిలీ అయ్యారు.బాధ్యతలు చేపట్టిన ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. శాంతి భద్రతలను కాపాడేందుకు, ట్రాఫిక్ సమస్య పరిష్కారం, ప్రజలు సహకరించాలని కోరారు.

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

నవతెలంగాణ-అడ్డగూడూరు

పోరాటాలతో సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్రు అనిల్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని కోటమర్తి గ్రామంలో మేడే వారోత్సవాల్లో భాగంగా పార్టీ సీనియర్ నాయులు శమాల మల్సూర్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గుండాల మండల కార్యదర్శి మద్దేపురం రాజు,అడ్డగుడూర్ మాజీ మండల కార్యదర్శి వల్లంభట్ల శ్రీనివాసరావు, శాఖ కార్యదర్శి కందుల ఐళ్లమళ్లు,సోమయ్య,మల్లయ్య,బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.



బియ్యం పంపిణీ

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలకేంద్రానికి చెందిన ఎర్రోళ్ల లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.ఆమె కుటుంబానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య సహకారంతో 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షులు మహేందర్‌గౌడ్, నాయకులు సిరిపంగ లక్ష్మణ్, కోయ కనకయ్య, మేడిశెట్టి సురేందర్, ఎండి బాబర్, కోయ జాను, ప్రభాకర్, రాంగళ్ళ రాజనర్సు, కోయబాను, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకకు హాజరైన జెడ్పీ చైర్మెన్

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలపరిధిలోని పులిగిల్ల గ్రామంలో ఈర్ల రమేష్ ముదిరాజ్ కుమార్తె సంగీత -మత్స్యగిరిల వివాహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జెడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు కళ్లెం సుదర్శన్‌రెడ్డి, నాయకులు దోడ్డి భిక్షపతి, నక్కలపల్లి సర్పంచ్ నర్సింహ, పాల్గొన్నారు.

యువత క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

యువత క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు బెల్లంకొండ రామచంద్ర గౌడ్, కబడ్డీ జాతీయ క్రీడాకారుడు రవీందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపు హై స్కూల్ నందు జరుగుతున్న కబడ్డీ వేసవి శిక్షణ శిబిరాన్ని సందర్శించిన అనంతరం వారు మాట్లాడారు. క్రీడా అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో వేసవి శిబిరాలను నిర్వహిస్తున్నారని, యువకులు ఉపయోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సునీల్ కుమార్, దేవిశెట్టి రవి, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల వంటావార్పు

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శుల శాంతియుత నిరవధిక సమ్మె ఆదివారానికి 10 వ రోజుకు చేరుకుంది. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు పంచాయతీ కార్యదర్శులు అందరూ వంటావార్పు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మహేందర్,మల్లేష్,రాహుల్‌రెడ్డి, కనకరాజు, స్వప్న,ఇందిర, మీనా, శ్రీలత, శ్రీకాంత్‌రెడ్డి,తిరుమలాచారి, సర్వర్‌నాయక్ పాల్గొన్నారు.

రేపు ఆలేరు బంద్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు రైల్వేగేట్, అండర్ పాస్ అసంపూర్తిగా నిలిచిపోయిన నిర్మాణాన్ని పూర్తిచేయాలని కోరుతూ ఈనెల9 న ఆలేరు బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ బీజేపీ పట్టణ కమిటీ ఆదివారం ప్రజలకు పిలుపునిచ్చింది.ఆలేరు అండర్‌పాస్ అసంపూర్తి నిర్మాణాన్ని పూర్తి చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో 38 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తూ అధికారులకు వినతిపత్రాలు ఇస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధుల నుండి పట్టింపు లేదన్నారు.ఆలేరు ప్రజలను రెండుగా విభజిస్తున్న రైల్వే అండర్‌పాస్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని ప్రజాసంఘాలు దీక్షకు మద్దతు తెలిపాయి.

చిన్న పత్రికల జిల్లా అధ్యక్షునిగా చింతకింది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన చిన్న పత్రికల జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం నిర్వహించిన చిన్న పత్రికల సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు చింతకింది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పత్రికల సమస్యల కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు.సమాజంలోని ప్రజాప్రతినిధులందరూ చిన్నపత్రికలను కూడా ప్రోత్సహించాలన్నారు.ప్రతి వార్తను కవర్ చేసే సత్తా కేవలం చిన్న పత్రిక ఉన్నదని ప్రజలు గుర్తించాలన్నారు.ఈ సందర్భంగా టీఆర్ 9 జిల్లా ప్రతినిధి బైరివిశ్వనాథం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.జిల్లా గౌరవ అధ్యక్షునిగా గంగాధర్ శ్రవణ్‌కుమార్, కోశాధికారిగా చింతకిందికృష్ణ, గౌరవ సలహాదారులుగా పోతుగంటి సంపత్‌కుమార్‌గౌడ్ తదితరులను ఎన్నుకున్నారు.



శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణ శంకుస్థాపన

నవతెలంగాణ-నల్లగొండరూరల్

మండలంలోని దోరెపల్లి గ్రామంలో మద్ది విద్యాసాగర్‌రెడ్డి జ్ఞాపకార్థం ఆదివారం ఆయన కూతురు అల్లుడు మద్ది వినీలా రెడ్డి-విజయ్ మోహన్ సహకారంతో సుమారు కోటి రూపాయలతో నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం"శంకుస్థాపన ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన భూమి పూజ కార్యక్రమంలో శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్, స్థానిక మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగొని రమేశ్ గౌడ్, కనగల్ మండల ప్రజా ప్రతినిధులు, ఎంపీపీ ఎస్కే. ఖరీమ్ పాషా, వైస్ ఎంపీపీ రామగిరి శ్రీధర్‌రావు, పీఏసీఎస్ చైర్మెన్ వంగాల సహదేవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ తల్లి దేవస్థానం శంకుస్థాపన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్ పల్లి గ్రామం నందు మాల కులదేవతైన శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవస్థానం కు ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలోజిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి , మండల పరిషత్ అధ్యక్షులు సూది రెడ్డి నరేందర్ రెడ్డి , మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు దుబ్బాక శ్రీధర్ పావని, ముత్తయ్య మాజీ జిల్లా ప్రాదేశిక సభ్యులు దూదిమెట్ల సత్తయ్య వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నిర్వాహన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

అభయాంజనేయ స్వామి దేవాలయ నూతన కార్యవర్గం ఎన్నిక

నకిరేకల్ :పట్టణంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన చైర్మెన్‌గా కోటగిరి శ్రీనివాస్, శాశ్వత గౌరవ అధ్యక్షుడిగా గజ్జల సూర్యప్రకాష్ రావు, ఉపాధ్యక్షుడిగా వీరవిల్లి రఘునాథ్, ప్రధాన కార్యదర్శిగా చందా కృష్ణయ్య, కోశాధికారిగా గర్రె శ్రీనివాసులు, ధర్మకర్తలుగా గుర్రం అంతయ్య, కందాల నారాయణరెడ్డి, శివకోటి ఆంజనేయులు, కందగట్ల వెంకటేశ్వర్లు, బచ్చు హనుమంతు, పద్ధతి వెంకన్న, గజ్జల హనుమాన్, సిగ రామకృష్ణ, కోటగిరి శ్రీనివాస్, కందగట్ల సంతోష్ ఎన్నికయ్యారు.

దూరం నీరు దుబారా....

నవతెలంగాణ-రామన్నపేట

గ్రామీణ ప్రజల దాహార్తి తీర్చడానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి సుదూర ప్రాంతాల నుండి పైప్‌లైన్ ద్వారా తరలిస్తున్న అధికారుల నిర్లక్ష్యమో, స్థానికుల వైఫల్యమో ఆ కృష్ణ నీరు ప్రజల దాహార్తి తీర్చకముందే సుదూరంగా వస్తున్న ఆ నీరు మధ్యలోనే దుబారావడం బాధాకరం.మండల కేంద్రంలోని నీర్నెముల గ్రామ రోడ్డులోని బీసీకాలనీ వద్ద కృష్ణ పైప్‌లైన్ లీకై నీరు చిమ్ముతూ నేలపాలై కనిపించింది.లక్ష్మాపురం వరకు నూతనంగా నిర్మించనున్న తార్‌రోడ్డులో భాగంగా రోడ్డుకు ఇరువైపులా డోజర్ సహాయంతో చదును చేస్తున్న సందర్భంలో పైప్‌లైన్ తగిలి లీకై ఉండవచ్చునని కాలనీవాసులు అనుమానిస్తున్నారు.ఏదేమైనా సంబంధిత అధికారులు యుద్ధప్రాతిపదికన పైపులైన్ లీకేజీకి మరమ్మతులు నిర్వహించి, తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.



బొడ్రాయి పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే పైళ్ళ

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డు మాసుకుంటలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠాపన పండుగ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి ఆదివారం పాల్గొన్నారు.దుర్గమ్మ గుడి వద్ద ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మెన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, జెడ్పీటీసీ సుబ్బారు బీరు మల్లయ్య పాల్గొన్నారు.

యువ సంఘర్షణ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-భువనగిరి

హైదరాబాద్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రేపు నిర్వహిస్తున్న యువసంఘర్షణ సభకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ విచ్చేస్తున్న సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గం నుండి, కాంగ్రెస్ శ్రేణులు మహిళలు యువకులు విద్యార్థులు అందరూ పాల్గొనాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తుంకోట నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎనిమిది మండలాల పార్టీ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,ఎంపీపీలు,జెడ్పీటీసీలు, సర్పంచులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ఎస్‌యూఐ,ఇతర నాయకులు కలిసి యువత డిక్లరేషన్‌సభను విజయవతం చేయాలని పిలుపునిచ్చారు.

సదర్శాపురంలో రూ.5 లక్షలతో కమ్యూనిటీ హాల్

నవతెలంగాణ-మోత్కూర్

మండలంలోని సదర్శాపురం గ్రామంలో వర్రె రాఘవులు స్మారక బీసీ కమ్యూనిటీహాల్ నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ ప్రకటించారు. మోత్కూర్ మండలం సదర్శాపురం గ్రామంలో ఆదివారం వర్రె రాఘవులు రెండోవర్ధంతి సందర్భంగా రాఘవులు విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఘవులు ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారన్నారు.గ్రామానికి మంచిపేరు తెచ్చారని కొనియాడారు.వీఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రతిభ కలిగిన నిరుపేద విద్యార్థులకు రూ.5వేలు, రూ.1.50 లక్షలతో గ్రామంలోని శివాలయాన్ని పునరుద్ధరించి శివలింగాన్ని ప్రతిష్ఠాస్తామని ఆయన కుమారుడు డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వర్రె కవితశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రామాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో శ్రీ సీతారామస్వామి దేవాలయం, బొడ్రాయి, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో శుక్రవారం ఎమ్మెల్యే నోముల భగత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, జడ్పీటీసీ అబ్బీడి కృష్ణారెడ్డి, పాక్స్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి, మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుల గజ్జెల లింగారెడ్డి, దేవస్థానం చైర్మన్ కర్ణ గురువయ్య, కర్ణ దామోదర్ రెడ్డి,బోయ నరేందర్‌రెడ్డి, బొడ్డుపల్లి నారాయణ, మున్సిపల్ చైర్మన్ సలహాదారుడు కర్ణ శరత్ రెడ్డి,యూత్ అధ్యక్షుడు మెండే సైదులు, రావుల లింగయ్య, బుర్రి మొగిలయ్య, యూత్ ప్రధాన కార్యదర్శి తుడుం రాకేష్, తదితరులు పాల్గొన్నారు.